ప్రజాశక్తి

గురువారం 9 నవంబరు 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

ప్రజల పక్షం ఉన్న వారినే ఎన్నుకోండి

- బిజెపికి జనసేనను తాకట్టు పెడుతున్న పవన్ కళ్యాణ్
- ప్రజా రక్షణభేరి బస్సు యాత్రలో వి.శ్రీనివాసరావు
- జోరు వానలోనూ సాగిన యాత్ర
- కృష్ణాజిల్లాలో ప్రవేశం...ఎన్‌టిఆర్ జిల్లాలో ముగింపు...

విజయవాడ : అసమానతలు లేని సమాజం ప్రజా సమస్యలపై పోరాడుతున్న వారినే ఎన్నుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నాయని, జనసేన పార్టీని పవన్ కల్యాణ్ బిజెపికి తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. 'అసమానతలు లేని అభివృద్ధి కోసం' పార్వతీపురం జిల్లా సీతంపేటలో గత నెల 30న ప్రారంభమైన సిపిఎం ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర బుధవారం ఏలూరు మీదుగా కృష్ణా జిల్లాలోకి ప్రవేశించి ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో ముగిసింది. ఈ సందర్భంగా విజయవాడ, హనుమాన్ జంక్షన్, గన్నవరంల్లో జరిగిన సభల్లో శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసినట్లుగానే భవిష్యత్తులో జనసేన పార్టీని పవన్ కల్యాణ్ బిజెపిలో విలీనం చేయడం ఖాయమన్నారు.

జోరు వానలోనూ సాగిన యాత్ర

ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించిన అనంతరం మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

హనుమాన్‌జంక్షన్లో బైక్ ర్యాలీ

విజయవాడ : అసమానతలు లేని సమాజం కోసం సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరి యాత్ర బుధవారం రాత్రి విజయవాడ లెనిన్ సెంటర్‌లో ముగిసింది. ఉదయం హనుమాన్ జంక్షన్ వద్ద కృష్ణాజిల్లాలోకి ప్రవేశించిన యాత్ర తేలప్రోలు, ఉంగుటూరు, వెన్నూతల, గన్నవరం చేరింది. ఆయా ప్రాంతాల్లో బస్సు యాత్రకు ఘన స్వాగతం లభించింది. అనంతరం గూడవల్లి మీదుగా సాయంత్రానికి ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించింది. రామవరప్పాడు రింగ్ సెంటరు వద్ద పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఎన్‌టిఆర్ జిల్లాలోకి ప్రవేశించినప్పటి నుండి యాత్ర ముగిసే వరకు జోరున వర్షం కురుస్తున్నా లెక్కచేయకుండా యాత్రను కొనసాగించారు. రెడ్ షెల్యూట్ కామ్రేడ్ వి శ్రీనివాసరావు, జయప్రదం చేయండి బస్సు యాత్రను అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. అక్కడ నుండి యాత్ర రామవరప్పాడు ఫ్లైఓవర్ మీదుగా లెనిన్ సెంటర్‌కు చేరుకుంది. లెనిన్ సెంటర్‌లో ముఠా వర్కర్స్ యూనియన్ నేతృత్వంలో యాత్ర బృందంపై పూలవర్షం కురిపించారు. చివరిగా బస్సు యాత్ర బృందానికి మెమెంటోలు అందజేసి సత్కరించారు. జోరున వర్షంలో సైతం ఎదురొచ్చి స్వాగతం పలికిన నేతలు, కార్యకర్తలకు, మొదటి నుంచి చివరి వరకు తనతో నడిచిన బస్సు యాత్ర బృందానికి వి.శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.

(పూర్తి వివరాలు మెయిన్, జిల్లా టాబ్లాయిడ్ 5వ పేజీలో)

విద్యాసంస్థల బంద్ విజయవంతం

విద్యార్థి సంఘాల నేతల అరెస్టు

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేయాలని కోరుతూ బుధవారం ఎస్‌ఎఫ్‌ఐతో పాటు పలు విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా విద్యార్థి సంఘాలు,యువజన సంఘాలు ముందుగానే ప్రకటించడంతో పలు ప్రయివేటు విద్యా సంస్థలు ముందుగానే సెలవు ప్రకటించాయి. కొన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు యథావిధిగా ప్రారంభమవ్వడంతో నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలతో పాటు పలు పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నేతలు వెళ్లి ఆయా సంస్థల నిర్వాహకులతో మాట్లాడి బంద్‌కు సహకరించాలని విద్యార్థులకు బయటకు పంపించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్‌ను విద్యార్థి యువజన నాయకులను పోలీసులు ముందస్తు గృహ నిర్బంధం, అక్రమ అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండించారు. నగరంలోని ఎస్‌టివిఆర్ మునిసిపల్ పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం జరిగింది. ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల వద్ద బంద్ నిర్వహిస్తున్న విద్యార్థి నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. బలవంతంగా వ్యాన్‌లోకి ఎక్కించి 20 మందిని అరెస్టు చేశారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

విజయవాడలో నేతలను అరెస్టు చేస్తున్న తీసుకెళుతున్న దృశ్యం

నేడు మందస బస్సు యాత్ర రాక

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం, మంతెన సీతారాం నేతృత్వంలో ఈనెల 2న శ్రీకాకుళం జిల్లా మందసలో ప్రారంభమైన ప్రజారక్షణభేరి బస్సు యాత్ర గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు ఏలూరు జిల్లా కలిదిండి మీదుగా కృష్ణాజిల్లా గుడివాడలోకి ప్రవేశిస్తుంది. ఈ సందర్భంగా ఒంటి గంటకు గుడివాడ, 5 గంటలకు మచిలీపట్నంలో బహిరంగ సభలు నిర్వహిస్తారు. మచిలీపట్నం బస చేస్తారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు చల్లపల్లిలోని అమర్‌స్థూపం వద్ద యాత్ర ప్రారంభమవుంది. 11 గంటలకు పామర్రు, మధ్యాహ్నం ఒంటి గంటకు ఉయ్యూరు, సాయంత్రం 3 గంటలకు పోరంకిలో సభలు నిర్వహిస్తారు. సాయంత్రం ఐదు గంటలకు యాత్ర విజయవాడకు చేరుతుంది.

నియంత్రణ చర్యలు కట్టుదిట్టం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : విద్యా సంస్థల యాజమాన్యాలు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా చిత్తశుద్ధితో మాదకద్రవ్యాల వినియోగంపై పటిష్ట నిఘా ఉంచి.. అప్రమత్తతతో కట్టడి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన నార్కో జిల్లాస్థాయి సమావేశం జరిగింది. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి.. ఆరోగ్యకర జీవనశైలిని అలవరచుకుంటూ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు నిబద్ధతతో కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

శ్రద్ధాంజలి

జననం : 05-02-1932 మరణం : 01-11-2023

కీ॥శే॥ మద్దుల నాగమల్లేమ్మ గారు

అనురాగం, ఆప్యాయత, ప్రేమానురాగాలతో, మేము నమ్మిన సిద్ధాంతాన్ని విశ్వసిస్తూ... మాకు స్వేచ్ఛనిచ్చిన మా అమ్మగారు మద్దుల నాగమల్లేమ్మ గారి మరణం మాకు తీరని లోటు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

కుమారులు - కోడలు
మద్దుల బసవయ్య, సిపిఎం దివి ఏరియా సీనియర్ నాయకులు
మద్దుల చిన్న బసవయ్య (లేటు) - కుసుమ
మనుమడు : మద్దుల నాగరాజు -వాణి
మనవరాళ్ళు : తలారి జ్యోతి - జయరాజు
మిట్ట చిన్నారి - రాము
ముని మనుమలు, ముని మనవరాళ్లు

పెద్దకర్మ : ది.9-11-2023 గురువారం నాడు మొవ్వ మండలంలోని నిడుమోలు గ్రామంలో మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

3వ వర్ధంతి

కీ॥శే॥ డా॥ దారుణ సత్యప్రసాద్ గారు

సమాజంలో అందరూ బాగుండాలి..అందులో నేనుండాలి.. అనే ఆశయంతో జీవితమంతా పనిచేసిన మహనీయులు, రైతులు కర్షకులు పేదల సంక్షేమం కోసం పనిచేసిన రైతు నాయకుడు, కుటుంబ సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప వ్యక్తి.. డాక్టర్ దారుణ సత్య ప్రసాద్ భువి నుండి దివికి ఎగసి నేటికీ మూడు సంవత్సరాలు అయ్యిందంటే నమ్మలేకున్నాం.. అయినా అది నిజం. ఆయన ఆత్మకు శాంతి కలగాలని.. ఆయన చూపిన బాటలో ముందుకు నడుస్తామని మన సాక్షిగా చెబుతూ... మూడవ వర్ధంతి సందర్భంగా జోహార్లు అర్పిస్తూ..

భార్య : దారుణ అన్నపూర్ణ

కుమారుడు - కోడలు
దారుణ కిరణ్‌కుమార్ - రమాదేవి
మనుమడు : ధనశ్రీ హర్ష మనుమరాలు : తన్వి

అల్లాపురం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

'ఆరోగ్య సురక్ష' శిబిరాల పరిశీలన

ఆరోగ్య సురక్ష క్యాంప్‌లో వెలంపల్లి తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 34, 41, 49, 51 డివిజన్లలో నాలుగు సచివాలయాల పరిధిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్న ప్రజలకు మందులు పంపిణీ చేసే కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బండి పుణ్యశీల, ఎమ్‌డి ఇర్ఫాన్, బుల్లా విజయ్, మరుపిళ్ల రాజేష్, వైసిపి నాయకులు కేసరి కృష్ణారెడ్డి, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

మాట్లాడుతున్న డాక్టర్ కీర్తి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వాసవ్య మహిళా మండలి, యూనిసెఫ్ సంయుక్త ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై ఒకరోజు శిక్షణా శిభిరం బెంజ్ సర్కిల్ వద్ద గల వసవ్యా మహిళా మండలిలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వాసవ్య మహిళా మండలి అధ్యక్షులు డాక్టర్ బి.కీర్తి మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడానికి వాసవ్య మహిళా మండలి కష్ణా , యన్.టి.ఆర్ జిల్లాలలో కార్యక్రమాలను గత తొమ్మిది నెలల నుండి నిర్వహిస్తుందని అన్నారు. శ్రీ సత్యసాయి, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలోని వాసవ్య కార్యకర్తలకు ఈ శిక్షణను యూనిసెఫ్ సహకారంతో శిక్షణను ఏర్పరచామన్నారు. అనంతరం మురళి కష్ణ, కౌమార పిల్లల సంరక్షణ అధికారి, యూనిసెఫ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు అత్యధికంగా జరిగే జాబితాలో ఆంధ్రప్రదేశ్ ఐదవ స్థానంలో ఉందని మనకంటే ముందు బీహార్, వెస్ట్ బెంగాల్, అస్సామ్, జార్కాండ్ ఉన్నాయని, అన్నారు. దక్షిణ భారతదేశం లో మన రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని అన్నారు. 8వ తరగతి నుండి 10 వ తరగతి పిల్లలకు భవిష్యత్ ప్రణాళిక పాఠశాలల నుండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిర్దేశించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి సంఘీభావం

ప్రజాశక్తి - తిరువూరు : విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం తిరువురులోని ఫ్యాక్టరీ సెంటర్‌లో స్టీల్ ప్లాంట్ ఉద్యమంపై వైసిపి ప్రభుత్వ మెతక వైఖరి పట్ల నిరసన తెలిపారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదాలు చేశారు. 56 మంది బలిదానంతో ఏర్పడిన విశాఖ ఉక్కు ప్రభుత్వరంగ పరిశ్రమను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్న కేంద్రం ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తున్నామని, వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పార్లమెంట్‌లో బాయ్‌కట్ కూడా చేయలేదని టిడిపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ అన్నారు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

ప్రజాశక్తి - వత్సవాయి : దళితవాడలో బుధవారం మూడు రోజుల పుట్టగొడుగుల పెంపకం నైపుణ్యంపై డాక్టర్ ఆర్.ప్రభావతి, గహ విజ్ఞాన శాస్త్రవేత్త శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని మక్కపేటలో డాక్టర్ కె.ఎల్. రావు కషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కష్ణంరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పుట్టగొడుగులు పోషకాల గని అంతేకాకుండా ముఖ్యంగా గ్రామీణ మహిళలకు, యువతీ యువకులకు స్వయం ఉపాధి కూడా చక్కటి అవకాశం అని తెలిపారు. అనంతరం డాక్టర్ కష్ణంరాజు మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకంలో మెళకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 100 మంది కిశోర బాలికలూాల్గొని గడ్డిని ముక్కలు ముక్కలుగా కట్టేయడం, నానబెట్టడం ఇలాంటి దశలో నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సిబ్బంది, ఎసిడిపిఓ గ్రామ సర్పంచ్, అంగన్వాడీ వర్కర్స్, వాలంటీర్లు, డ్వాక్రా క్లస్టర్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

విశాఖ ఉక్కు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేయాలని కోరుతూ బుధవారం ఎస్ఎఫ్ఐతో పాటు పలు విద్యార్థి సంఘాలు ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. బంద్ సందర్భంగా విద్యార్థి సంఘాలు,యువజన సంఘాలు ముందుగానే ప్రకటించడంతో పలు ప్రయివేటు విద్యా సంస్థలు ముందుగానే సెలవు ప్రకటించాయి. కొన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు యథావిధిగా ప్రారంభమవ్వడంతో నగరంలోని ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాలతో పాటు పలు పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నేతలు వెళ్లి ఆయా సంస్థల నిర్వాహకులతో మాట్లాడి బంద్‌కు సహకరించాలని విద్యార్థులకు బయటకు పంపించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్‌ను విద్యార్థి యువజన నాయకులను పోలీసులు ముందస్తు గృహ నిర్బంధం, అక్రమ అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండించారు. నగరంలోని ఎస్‌టివిఆర్ మునిసిపల్ పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం జరిగింది. ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ కళాశాల వద్ద బంద్ నిర్వహిస్తున్న విద్యార్థి నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. బలవంతంగా వ్యాన్‌లోకి ఎక్కించి 20 మందిని అరెస్టు చేశారు.

విజయవాడలో...

వీరులపాడులో..

మైలవరంలో...

కంచికచర్లలో...

తిరువూరులో...

నందిగామలో...

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.అశోక్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ని ప్రయివేటీకరణ చేయడం వల్ల నిరుద్యోగయువతకు ఉద్యోగ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఎక్కువ ఆదాయం అందించే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేయడం సరికాదన్నారు. కడపలో స్టీల్ ఫ్లాంట్ ఏర్పాటు చేయాలని, రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ విద్యా సంస్థల బంద్‌కు సహకరించిన ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సెంట్రల్ సిటీ నాయకులు షేక్ ఆశా, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **చందర్లపాడు :** చందర్లపాడు ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కె.జి నుండి పి.జి వరకు చందర్లపాడు మండలంలోని విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నందిగామ మండల అధ్యక్షుడు పాటి రవికుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చందర్లపాడు నాయకులు మాదిరాజు ప్రసాద్,సీతంశెట్టి అజయ్ పాల్గొన్నారు. **వత్సవాయి :** పలు గ్రామాల్లో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మూసివేశారు. దుకాణాలు, సినిమా హాళ్లు మధ్యాహ్నం వరకు ఆర్టీసీ బస్సులు ఆగిపోయాయి. **వీరులపాడు :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు తరగతుల బహిష్కరిస్తూ విశాఖ ఉక్కు కర్మకారాన్ని కాపాడాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, విద్యార్థులకు పాల్గొన్నారు. **కంచికచర్ల :** కంచికచర్లలో ప్రైవేటు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ నాయకులు మూయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ జాహీద, మాధవ్, ప్రేమ్, గోపి, శశి, అక్బర్, నాగేంద్ర, మోహన్, జాన్ సైదా, తదితరులు పాల్గొన్నారు. **మైలవరం :** విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వం రంగంలోనే కొనసాగించాలని ప్రైవేటీకరణ చేయొద్దని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు ఇచ్చిన విద్యాసంస్థల బందు బుధవారం మైలవరంలో విజయవంతం అయింది. ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు ముందుగానే బందు ప్రకటించాయి. ప్రభుత్వ పాఠశాలలో తెలిసి ఉండటంతో ఎస్ఎఫ్ఐ మైలవరం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎం చరణ్ తేజ్, అజయ్ కుమార్‌లు తెరిచి ఉన్న పాఠశాలలను మూయించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందీపాము విజయకుమార్, పూర్ణ, ఎస్ఎఫ్ఐ గర్ల్స్ కన్వీనర్ వేద, రమ్య పాల్గొన్నారు. **తిరువూరు :** విద్యా సంస్థల బంద్ తిరువూరులో విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో నాయకులు బలగాని వెంకటేశ్వరావు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు సత్య నారాయణ, ఎస్ఎఫ్ఐ నాయకులు చెరుకు మోహన్ కష్ణ, దుర్గాప్రసాద్, నాగరాజు, రఫీ, సురేంద్ర, ఎవైఎఫ్ఐ నాయకులు షేక్ సుభాని, ఎం.ఉదయ్ విద్యార్థులు పాల్గొన్నారు. **నందిగామ :** ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం విద్యాసంస్థల బంద్ విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, ఏఐవైఎఫ్ నాయకులు అంజి మాట్లాడారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ సాధనే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు మన్నే అంజి వేముల వీరయ్య ఎఐఎస్ఎఫ్ నాయకులు రామకష్ణ ఎస్ఎఫ్ఐ నాయకులు హషేన్, ఖజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చందర్లపాడులో...

ప్రజారక్షణ భేరి విజయవంతం కోరుతూ...

పోస్టర్ ఆవిష్కరణలు, కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - చందర్లపాడు: చందర్లపాడులో ఇంటింటికీ ప్రజారక్షణభేరి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఎం శాఖ కార్యదర్శి షేక్ హస్సాన్ సభ్యులు వేల్పుల ఎసోబు, తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు :** తిరువూరులో సిపిఎం నాయకులు కార్యకర్తలు బుధవారం ప్రచార ర్యాలీ నిర్వహించారు. మధిర రోడ్డు నుండి మెయిన్ రోడ్ బస్టాండ్ మీదగా బోసుబొమ్మ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ ప్రాధాన్యతను నినాదాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్, నాయకులు ఎస్.వి.భద్రం, ఆకుల రవి, బి.వెంకటేశ్వరరావు, కె.వెంకటరత్నం. తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహ్మద్ పేట గ్రామంలో బుధవారం బైక్ జాతాను సిపిఎం మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడారు. అనంతరం బైక్ జాత మండలంలోన షేర్ మహమ్మద్ పేట, గండ్రాయి, మల్కాపురం, రామచంద్రుని పేట, తక్కెళ్ళపాడు, గరికపాడు, బలుసుపాడు, అన్నవరం, బూదవాడ, రెడ్యా నయక్ తండ, అనుమంచిపల్లి గ్రామాలలో బైక్ జాతాతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** పట్టణం 11వ వార్డులో సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ద్రోహం చేసిన మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నందిగామ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం, జి.గోపినాయక్, తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం:** ప్రజారక్షణభేరిని విజయ వంతం చేయాలని గంపలగూడెం మండలం సిపిఎం కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఊటుకూరు గ్రామంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ఎన్ జే చారి పాల్గొన్నారు.

తిరువూరులో బైక్ ర్యాలీ

చందర్లపాడులో

జగ్గయ్యపేటలో...

నందిగామలో...

గంపలగూడెంలో...

ప్రజాశక్తి
జిల్లా వార్తలు
3
గురువారం 9 నవంబర్ 2023

కలంకారీ పరిశ్రమ అభివృద్ధికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-గూడూరు : కలంకారీ కళ భావితరాలకు అందించేం దుకు, ఈ పరిశ్రమను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ బుధవారం పెడనలో కలంకారి వస్త్రాల తయారీ యూనిట్లను సందర్శించారు. కలంకారీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుని. కలంకారీని ప్రోత్సహించేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. తొలుత శ్రీనివాస కోరమండల్ కలంకారి యూనిట్ సందర్శించిన కలెక్టర్ కు యూనిట్ అధినేత డాక్టర్ వైయస్సార్ అచీవ్మెంట్ అవార్డు-2022 గ్రహీత పిచ్చుక శ్రీనివాస్ కలంకారి వస్త్రాల తయారీ, రంగుల అద్దకం గురించి కలెక్టర్ కు వివరించారు. అనంతరం ఝాన్సీ కలంకారి షోరూం, తయారీ యూనిట్ ను సందర్శించారు. ఈ సంస్థ అధినేత పిచ్చుక కోటేశ్వరరావు కలంకారి వస్త్రాల తయారీ లో దశలు, అవసరమైన రా మెటీరియల్, కార్మికుల నిపుణత గురించి కలెక్టర్కు వివరించారు. కలంకారి అద్దకానికి వినియోగించే బ్లాకుల తయారీ నిపుణుడు జాతీయ అవార్డు గ్రహీత శిల్ప గురు కొండ్రు గంగాధర్ కలెక్టర్ ను కలిసి డిజైన్ బ్లాక్ ల తయారీ గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కలంకారి కష్ణాజిల్లా ప్రత్యేకతగా నిలుస్తుందని అన్నారు. ఈ పరిశ్రమను భావితరాలకు అందించుటకు, ప్రమోట్ చేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమల శాఖ జిఎం ఆర్. వెంకట్రావు, డిడి విజయ్ కుమార్, హ్యాండ్లూమ్ ఏడి కే. అప్పారావు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : మచిలీపట్నం మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ గా గాడెల్లి డేవిడ్ శామ్యూల్ బుధవారం మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకారం చేశారు.మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీమంత్రి పేర్ని నాని పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పేర్ని కష్ణమూర్తి లతోపాటు వైసిపి నాయకులు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.ముందుగా డేవిడ్ సామ్యూల్ నివాస గహము నుండి భారీ ర్యాలీగా బయలుదేరి మార్కెట్ యార్డ్ వరకు ర్యాలీ కొనసాగింది.ఈ ర్యాలీలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్గా నియమితులైన డేవిడ్ శామ్యూల్ తో మార్కెట్ యార్డ్ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నూతన చైర్మన్ డేవిడ్ సామ్యూల్ ను ప్రజా ప్రతినిధులు క్రైస్తవ సంఘాల నాయకులు దళిత సంఘ నాయకులు ప్రజా ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

'ఆడుదాం ఆంధ్ర'ను విజయవంతం చేయాలి : ఎంపిపి

ప్రజాశక్తి-గన్నవరం : మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుకుందాం ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేయాలని గన్నవరం ఎంపిపి అనగాని రవి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర నిర్వాహణ ప్రణాళిక అధికారులు వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్య అతిధి గా విచ్చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతం లో సత్తా గల క్రీడాకారులకు తమ నైపుణ్యం చూపే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం యం.పి.డి. సత్యకుమార్, కష్ణా జిల్లా క్రీడల అభివద్ధి అధికారి కె ఝాన్సీ లక్ష్మి, ఉంగుటూరు ఎండిఒ శేషగిరి, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల అధికారులు పాల్గొన్నారు.

పాడిరైతుల సంక్షేమమే ధ్యేయం : చలసాని

ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్ : పాడి రైతు కుటుంబాల ఆర్థికాభివద్ధే కష్ణామిల్క్ యూనియన్ ధ్యేయమని చైర్మన్ చలసాని ఆంజనేయులు పేర్కొన్నారు. హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని వెంకటాద్రి పురం, జంగంగూడెం పాలసొసైటీలను బుధవారం ఆయన సందర్శించారు. పాడిరైతుల సంక్షేమమే మన మతం-అలుపెరుగని సేవ మన అభిమతం అనే కార్యక్రమంలో భాగంగా పాలసేకరణ, వెన్న శాతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంఘ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, రైతులతో సమావేశం నిర్వహించారు. పాల ఉత్పత్తి, వెన్నశాతం అభివద్ధికి చేపట్టాల్సిన అంశాలపై రైతులకు వివరించి నిర్వహణలో ప్రతి రైతు యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నారు.అనంతరం సొసైటీ అధ్యక్షులు శనగలు వెంకటశివజ్యోతి, డివి.సుబ్బారావు

బోనస్ పంపిణీ చేస్తున్న చలసాని ఆంజనేయులు

ఆధ్వర్యంలో 203 మంది పాడిరైతులకు రూ.796,525 బోనస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిలారు కిరణ్కుమార్, సూపర్వైజర్లు ఎస్ ప్రసాద్, పి.వీరాంజనేయులు,సొసైటీ సభ్యులు, పాడిరైతులు పాల్గొన్నారు.

మహిళలకు బెస్ట్‌మాస్ స్క్రీనింగ్

ప్రజాశక్తి-గన్నవరం : లైఫ్ షేర్ బ్లడ్ సెంటర్ రోటరీ ఫౌండేషన్ ద్వారా మహిళలకు బ్రెస్ట్ మాస్ స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు లైఫ్‌షేర్ బ్లడ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సుమన తెలిపారు. ఈ కార్యక్రమంలో 30 ఏళ్లు పైబడిన మహిళలకు బ్రెస్ట్ స్క్రీనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ఫౌండేషన్ గవర్నర్, జిల్లా 3020 రావూరి సుబ్బారావు, జిల్లా కార్యదర్శి, అన్ని విజయవాడ రోటరీ క్లబ్‌ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

నియమనిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి : దీపావళి పండుగ సందర్భంగా తాసిల్దార్ వి నాగభూషణం ఆధ్వర్యంలో బుధవారం దీపావళి మందు గుండు సామాను రిటైల్‌గా అమ్ముకునే వెంట్రప్రగడ గ్రామంలో స్థల పరిశీలన చేశారు. పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగకళ్యాణి , ఫైర్ సిబ్బంది పెదపారుపూడి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి రవికుమార్ , గ్రామ రెవెన్యూ అధికారి చాట్ల అజయ్ కుమార్, ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందు గుండు సామాగ్రి షాప్ యజమానులకు. తాసిల్దార్ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలన్నారు.

సేంద్రీయ కూరగాయల అమ్మకం

ప్రజాశక్తి గూడూరు : ప్రతి ఒక్కరు సేంద్రియ పద్ధతి లో పండించిన ఉత్పత్తులనే వాడాలని, తద్వారా ఆరోగ్యం గా ఉండాలని గూడూరు మండల అధ్యక్షులు సంగా మధుసూదన్ రావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ప్రకతి వ్యవసాయ విభాగం మచిలీపట్నం వారి ఆధ్వర్యంలో సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయల అమ్మకాలు ఆయన ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రతి బుధవారం ఎటువంటి పురుగుమందులు, ఎరువులు వాడని కూరగాయల అమ్మకాలు జరుగుతాయన్నారు. మండల వ్యవసాయ అధికారి శివప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

ప్రజాశక్తి-గన్నవరం : విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ మరియు కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం కోరుతూ గత 1000 రోజులుగా వివిధ రూపల్లో అనేక ఉద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో బుధవారం విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. అందులో భాగంగా గన్నవరం నియోజకవర్గం అంతటా ఏఐవైఎఫ్ నాయకులు పడమట నరేష్, ఎస్ ఎఫ్ ఐ, ఏఐఎస్ఎఫ్ మరియు అనేక సంఘాల నాయకులు బంద్‌లోపాల్గొన్నారు. ఏ ఐ వై ఎఫ్ కష్ణ జిల్లా నాయకులు తాటి శివరామకష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు చీలర రాజేష్, గౌతమ్, కె పి రెడ్డి పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా బుధవారం కృష్ణా జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలన్నీ బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంద్ జయప్రదం చేసినట్లు కృష్ణా జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శి సమరం తెలిపారు. ఈ సందర్భంగా సమరం మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యా సంస్థలు మద్దతు తెలిపాయన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ కార్యదర్శి సమీర్, ఎస్ఎఫ్ఐ నాయకులు సలీం, వంశీ, సోము, అభిషేక్, సాయిరాం తదితర విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు:** రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ లో భాగంగా బుధవారం మండలంలోని కళాశాలలను, పాఠశాలలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం ఆధ్వర్యంలో మూయించి వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ సమీర్, సలీం, వంశి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడాలని కడపలో నూతనంగా ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘాలు, మరియు యువజన సంఘాలు ఇచ్చిన విద్య సంస్థల బంద్ కార్యక్రమం బుధవారం విజయవంతం అయ్యింది. మచిలీపట్నంలో అన్ని పాఠశాలలు కళాశాలలతో పాటు కష్ణా యూనివర్సిటీ సైతం మూతపడ్డాయి. ఈ

గుడివాడలో...

మచిలీపట్నంలో..

కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు కీర్తి, మైకెల్, రోహిత్, ప్రదీప్, జపనీయ, జకర్ ,ఏఎస్ఎఫ్ఐ నాయకులు మా డపాటి చక్రి ,చేకుబోయిన రోహిత్, ఎం దుర్గారావు, సిహెచ్ శ్రీహరి, పాల్గొనగా ఎఐటియుసి జిల్లా నాయకులు లింగం ఫిలిప్ మద్దతు నిచ్చారు.

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఇటీవల జరిగిన స్థానిక బందరు రోడ్డు లో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదంలో మతుల సంఖ్య రెండు చేరింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడలో చికిత్స పొందుతూ కాసానగరంకు చెందిన రిక్షా కార్మికుడు పంతులు బుధవారం మతి చెందారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ సాంబయ్య ప్రమాదం జరిగిన రెండవ రోజు మతి చెందాడు. దీంతో మతుల సంఖ్య రెండు కు చేరింది.

రోడ్లు ఆక్రమిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : పమిడి ముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.కిషోర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తోట్లవల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న యకమూరు గ్రామంలో పర్యటించి సుధీర్ టింబర్ డిపో దగ్గర రోడ్డుకు ఇరువైపులా ఉన్న వాహనదారులను పిలిచి కౌన్సిలింగ్ చేశారు. ప్రజా జీవనానికి ఆటంకం కలిగించే విధంగా వాహనాలు నిలపడం, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఏ విధమైన ప్రమాదకర వాహనాలను సిగ్నల్స్ లేని విధంగా కలపను నిలుపుదల చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సుధీర్ టింబర్ డిపో యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు.ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరువైపులను ఆక్రమించి ఉన్న సుధీర్ టింబర్ డిపో కు చెందిన కలపను రోడ్డుకు ఇరువైపులా పెట్టవద్దని ప్రజలకు, వాహనదారులకు ఆటంకం కలిగించే పని చేయ్యవద్దని యాజమాన్యాన్ని పిలిచి హెచ్చరించారు. గస్తీ అనేది ముమ్మరం చేయాలని తోట్లవల్లూరు పోలీస్ సిబ్బందిని ఆజ్ఞాపించారు. ఈ విజువల్ పోలీసింగ్ లో పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం కిషోర్ బాబు తో పాటు తోట్లవల్లూరు ఎస్ఐ పీ. విశ్వనాథ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగిస్తున్న దృశ్యం

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-చల్లపల్లి : అవనిగడ్డ నియోజకవర్గానికి రూ.4.50 కోట్లు ఎంపీ లాడ్స్ నిధులతో అభివద్ధి పనులు చేపట్టినట్లు మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. బుధవారం చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలో ఎన్.టీ.పీ.సీ సీఎస్ఆర్ నిధులు రూ.65 లక్షలతో రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ పర్యవేక్షణలో నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. లక్ష్మీపురం సర్పంచ్ కొల్లూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, జడ్పీ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక, ఉప్పాలరాము ముఖ్య అతిధులుగా విచ్చేసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు మోపిదేవి ద్వారకనాథ్ పాల్గొన్నారు

ఫ్లెక్సీని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల : బిఎస్పీ అవనిగడ్డ నియోజకవర్గ ఇంచార్జి గుంటూరు నాగేశ్వరరావు పుట్టినరోజు సంధర్భంగా కొడాలి రిక్వెస్ట్ స్టాప్ దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ బ్యానర్ ధ్వసం చేసిన దుండగుల పై చర్యలు తీసుకోవాలని జిఎన్నార్ యూత్ బుధవారం డిమాండ్ చేశారు. ఘంటసాల మండలం కొడాలి గ్రామంలో ఇటీవల బిఎస్పీ నేత నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా జిఎన్నార్ యూత్ ఆధ్వర్యంలో రిక్వెస్ట్ స్టాఫ్ వద్ద బ్యానర్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేశారు. కాగా మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు జిఎన్నార్ యూత్ ఏర్పాటు చేసిన బ్యానర్ ను ధ్వసం చేశారు. ఇది గుర్తించిన జిఎన్నార్ యూత్ సభ్యులతో పాటు గ్రామస్తులతో కలసి బిఎస్పీ నేత గుంటూరు నాగేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బ్యానర్ ధ్వసం చేసిన సంఘటనలో కొంతమంది పై తమకు అనుమానం ఉందని, ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిఎన్నార్ యూత్ సభ్యులు కనగాల శివాజీ, చుట్టూరి పవన్, దేవరపల్లి శ్రీనివాసరావు, గుంటూరు కార్తీక్ పాల్గొన్నారు.

ఓటరు వెరిఫికేషన్‌పై జనసేన మహేష్ చర్చలు

ఓటర్ల పరిశీలనపై జనసేన చర్చలు

ప్రజాశక్తి - భవానీపురం : రానున్న ఎన్నికల్లో 45వ డివిజన్‌కు సంబంధించి బూత్ కమిటీ నియామకాలు, డివిజన్ సమస్యలు, ఓటర్ జాబితా వెరిఫికేషన్ తదితర అంశాలపై డివిజన్ అధ్యక్షులు బొమ్మ రాంబాబుతో డివిజన్ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్, నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ బుధవారం చర్చించారు. ఈ కార్యక్రమంలో మామిడి చిన్న, రమేష్, దుర్గారావు, సింహాద్రి, 37వ డివిజన్ అధ్యక్షులు శిగినంశెట్టి రాము గుప్తా పాల్గొన్నారు. అనంతరం 54వ డివిజన్ కమిటీ ఏర్పాటు, పంజా సెంటర్లో ప్రచారం గురించి నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ముబీనా, సల్మా, అమిర్ భాష, సోమి గోవింద్, శ్రీను, ప్రశాంత్, మహేష్ తదితరులతో పోతిన మహేష్ చర్చించారు

పేద విద్యార్థికి గన్నె ప్రసాద్ చేయూత

ప్రజాశక్తి మైలవరం : ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన విజయ దుర్గకు ల్యాప్‌టాప్ నిమిత్తం టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ (అన్న) రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న గన్నె

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

నేటి నుండి 'ఎపికి జగనే ఎందుకు కావాలి' : ఎంఎల్‌ఎ వెలంపల్లి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక భవానీపురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంపై బుధవారం మాజీ మంత్రి వైకాపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ మల్లాది విష్ణు, తూర్పు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దేవినేని అవినాష్, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వెలంపల్లి మాట్లాడుతూ రేపటి నుండి ఏపికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం ప్రారంభం కాబోతుందన్నారు. ఆర్థికంగా ఎపి బలోపేతం అవడానికి కారణం సిఎం జగన్ అని కొనియాడారు. జగన్ సిఎం కాకముందు తలసరి ఆదాయంలో ఎపి చాలా వెనుకబడి ఉందన్నారు. వ్యవసాయ, పరిశ్రమ రంగంలో జగన్ హయాంలో ఏపీ చాలా ముందజలో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విదేశాల్లో తమ ప్రతిభ చూపించేస్థాయికి తీసుకెళ్లిన ఘనత జగన్‌దేనన్నారు. ఆరోగ్యసురక్ష, రైతు బరోసా, హెల్త్ క్లీనిక్స్, సచివాలయాలు, 30 లక్షల మంది పేదవారికి ఇళ్లపట్టాలు ఇచ్చి ఇళ్లు కట్టించిన ఘనత జగన్‌దేనన్నారు. అవినీతిరహిత పరిపాలన కావాలంటే జగన్ పరిపాలన కావాలన్నారు. **నందిగామ :** అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి జగనన్నే కావాలని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ పేర్కొన్నారు. నందిగామ పట్టణంలోని 9,10 వార్డు సచివాలయం, ముప్పాళ్ళ పరిధిలోని స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో "ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి" కార్యక్రమ నిర్వహణపై ప్రత్యేక సమావేశాలు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ 9వ తారీఖు నుండి "ఆంధ్రాకు జగనన్నే ఎందుకు కావాలి" కార్యక్రమం నందిగామ నియోజకవర్గంలో ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి మండలానికి ఒక గ్రామం – పట్టణంలో ఒక సచివాలయం చొప్పున.ప్రతిరోజు 5 సచివాలయాల్లో నిర్వహిస్తామన్నారు. ప్రజా తీర్పు బుక్ లెట్ల ద్వారా జగనన్న ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవాలన్నారు.

కారం మిల్లులో తనిఖీలు

ఎండుమిర్చిని పరిశీలిస్తున్న అధికారులు, బాటిళ్ళను సీజ్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - భవానీపురం : విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని కబేళా సెంటర్‌లో గల విజయదుర్గ కారం మిల్‌ను అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ షేక్ గౌస్ మొహిద్దిన్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో తయారుచేస్తున్న కారం నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గౌస్ మొహద్దీన్ మాట్లాడుతూ విజయ దుర్గ కారం మిల్‌పై కొన్ని ఫిర్యాదులు రావడం కారణంగా కబేళా సెంటర్లోని విజయదుర్గ కారం మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా లేబుల్ లేని కారం ప్యాకెట్లు విక్రయించడానికి సిద్ధంగా ఉంచడాన్ని గమనించామని. పది కేజీల కారం ప్యాకెట్లను సీజ్ చేసి తనిఖీల నిమిత్తం తరలించామని అధికారులు తెలిపారు. విజయ దుర్గ కారం మిల్లుపై కొన్ని సాధారణ ఫిర్యాదులు రావడం వల్ల మిల్లు మొత్తాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశామన్నారు. కారం తయారీకి సంబంధించి యాడెడ్ కలర్స్ కానివ్వండి లేక రంపపు పొట్టు వంటి ఏమైనా హాని కారక పదార్థాలు వాడుతున్నారా అనే విషయంపై తనిఖీలు నిర్వహించామన్నారు.

కాజ్ వే పరిశీలన

కాజ్‌వే పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండలంలోని అడవిరావులపాడు నల్లవాగుపై గల లో లెవెల్ కాజ్ వే (బ్రిడ్జి) కొంతభాగం కూలిపోవడంతో శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ బుధవారం స్థానిక నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ అడవిరావులపాడు నల్లవాగుపై గల కాజ్‌వే కింద నుండి నీటి ప్రవాహంతో మట్టి కొట్టుకుపోవడంతో బ్రిడ్జి స్లాబ్ కొంత భాగం కూలిపోయిందని చెప్పారు. దీంతో కాజ్ వే (బ్రిడ్జిపై) గుండా ప్రయాణం సాగించే దాదాపు 15 గ్రామాల రాకపోకలకు ఆటంకం ఏర్పడిందన్నారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక ప్రయాణాలకు వీలుగా యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆర్అండ్‌బి ఉన్నతాధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అరుణ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

దిశ మహిళా కమిటీ సభ్యురాలిగా ప్రవీణ

ప్రవీణకు మంజూరు పత్రం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - నందిగామ : ఎన్టీఆర్ జిల్లా దిశా మహిళా కమిటీ సభ్యురాలుగా నందిగామ బార్ అసోసియేషన్ సభ్యురాలు సీనియర్ న్యాయవాది కురగంటి ప్రవీణని నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ భారత ప్రభుత్వం పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ నిషేధం, పరిహారం చట్టం 2013, సెక్షన్ 29 ప్రకారం చట్టం అమలు నియమాలు ఎక్కడ అయితే మహిళా ఉద్యోగులు మహిళా పని వారు పని చేస్తారో సంబంధిత సంస్థలు నడుపు వారితో అనగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అధికారులకు ప్రభుత్వ రంగ సంస్థల అధికారులకు మరిన్ని రకాల ప్రైవేట్ సంస్థల సదరు చట్టాన్ని అనుసరించి ప్రతి యజమాని రాతపూర్వక ఆర్డర్ ద్వారా అంతర్గత ఫిర్యాదుల కమిటీని నియమించారు. ఈ కమిటీలో నందిగామ బార్ అసోసియేషన్ సభ్యురాలు సీనియర్ న్యాయవాది అయిన కురగంటి ప్రవీణను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ జీవో కాపీని ఎన్టీఆర్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంబాబు ప్రవీణాకి అందజేశారు. సీనియర్ న్యాయవాది ప్రవీణ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలోని మహిళలు అందరికీ అండగా ఉంటానన్నారు. తన నియామకానికి కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వైద్య విధాన పరిషత్ కమిషనర్‌ను కలిసిన ఎంఎల్‌ఎ



కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - నందిగామ : ఎపి వైద్య విధాన పరిషత్ కమిషనర్ శ్రీనివాస్‌ను అమరావతి తాడేపల్లిలోని తన కార్యాలయంలో ఎంఎల్‌ఎ మొండితోక జగన్ మోహన్‌రావు బుధవారం కలిశారు. నందిగామ ప్రభుత్వాసుపత్రిలో అదనపు వైద్య పరికరాలు కేటాయించాలని కోరారు. మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. నందిగామ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అప్ గ్రేడ్ అవ్వడంతో దానికి అనుగుణంగా అదనపు వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తుండటంతో అదనపు సదుపాయాల కేటాయించాలని, అదనపు వైద్య పరికరాల కేటాయింపులు చేయాల్సి ఉందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. గతంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో కేవలం 20 పడకల ఆస్పత్రికి సిఎం సహకారంతో 100 పడకల ఆస్పత్రిగా మంజూరు చేశారని దానికి అవసరమైన సదుపాయాలు కల్పించమని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందిచారని సౌకర్యాల కల్పనకు హామీ ఇచ్చారని తెలిపారు.

ఆలయ ఇఒగా వరప్రసాదరావు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వహణాధికారిగా దాసరి శ్రీరామ వరప్రసాద్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ ఆలయ కార్యనిర్వహణ అధికారిగా సి.జయ ప్రకాష్ బాబు బదిలీపై వెళ్లారు. గతంలో ఇదే ఆలయ కార్యనిర్వహణ అధికారిగా విధులు నిర్వహించి నెమలి దేవస్థానం కార్యనిర్వహణ అధికారిగా బదిలీపై వెళ్లిన శ్రీరామ వరప్రసాదరావు మరల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ కార్యనిర్వాహ ణాధికారిగా వచ్చారు.

దుర్గమ్మను దర్శించుకున్న దేవాదాయ కమిషనర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దర్శనార్థం రాష్ట్ర దేవాదాయ కమిషనర్ ఎస్.సత్యనారాయణ బుధవారం ఆలయానికి విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామరావు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం దర్శనం కల్పించి ఇఒ ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

పత్తి రైతులకు అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : కెఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రంలో పత్తి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గరికపాడు వ్యవసాయ క్షేత్రంలో సాంకేతిక నిపుణుల బందం ఆధ్వర్యంలో ఈసదస్సు నిర్వహించారు. వాణిజ్య పంటలైన పత్తి, మిరప, మొక్కజొన్న, మామిడి, జామ తదితర పంటలకు వచ్చే తెగులు, లద్దపురుగు, పచ్చ దోమ, నివారణ పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గరికపాడు సాంకేతిక నిపుణుల బందం, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ గంగాధరరావు, సచివాలయ సిబ్బంది, రైతులు వాలంటీర్లు పాల్గొన్నారు.

అకౌంట్స్ విభాగాన్ని పరిశీలిస్తున్న ఆలయ ఇఒ

దుర్గమ్మ ఆలయం పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం కార్యాలయంలోని పలు ఇంజినీరింగ్, పరిపాలనా, అకౌంట్స్, ఇతర విభాగాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్. రామరావు బుధవారం పరిశీలించి సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్జిత సేవా కౌంటరు, దర్శనం కౌంటర్లు, సమాచారం కేంద్రం, టోల్ ఫ్రీ తదితరాలు పరిశీలించి, రికార్డులు పరిశీలించారు.

పేదల ఆకలి తీర్చటమే ధ్యేయం

ప్రజాశక్తి - భవానీపురం : పేదల ఆకలి తీర్చటమే మొబైల్ అన్నా క్యాంటిన్ ధ్యేయమని మాజీ కార్పొరేటర్ పత్తి నాగేశ్వరరావు అన్నారు. టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న, టిడిపి బీసీ మైనార్టీ నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్‌ను బుధవారం 45వ డివిజన్ జోజినగర్ వద్ద ప్రారంభించారు.

టిడిపి మేనిఫెస్టో పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పట్టణంలో 10వ వార్డులో కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ఆధ్వర్యంలో 10వ వార్డులో మునుసూబు వీధి, జేఆర్సి కాలేజీ రోడ్డు, చిరునగర్, మఠం బజారులలో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధులలో ప్రతి ఇంటింటికి వెళ్లి మేని ఫెస్టోలోని హామీలను తెలియపరచి కరపత్రా లను పంపిణీ చేశారు.

ఆర్‌డిఒకు సన్మానం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నూతన ఆర్డీవో సాయిబాబుని టిడిపి నాయకులు బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రసిడెంట్ వీరంకి వీరాస్వామిన్, నాయకులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సికి ఆహ్వానం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణం వైసిపి కార్యాలయంలో శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్‌ను బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ నెల 19న విజయవాడ నగరంలోని కొత్తూరు తాడేపల్లిలో నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ మన సమారాధనకు హాజరుకావాలని ఆహ్వానాన్ని అందజేశారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపిదే గెలుపు

ప్రజాశక్తి - వత్సవాయి : టిడిపి జాతీయ కోశాధికారి, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, రాష్ట్ర టిడిపి ఆదేశాల మేరకు బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని తెలిపారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
గురువారం 9 నవంబర్ 2023

హనుమాన్‌జంక్షన్ వద్ద యాత్ర బృందానికి స్వాగతం

సుందరయ్యకు నివాళులర్పిస్తూ...

యాత్ర బృందంపై పూల వర్షం

• బైక్ ర్యాలీతో ముందుకు సాగిన బృందం • కృష్ణాజిల్లాలోకి ప్రవేశం...ఎన్‌టిఆర్ జిల్లాలో ముగింపు...

ప్రజాశక్తి-విజయవాడ, హనుమాన్‌జంక్షన్, ఉంగుటూరు, గన్నవరం

గన్నవరం నియోజకవర్గంలో బుధవారం ఎర్రజెండా రెపరెపలాడింది. వందలాది మోటారు బైక్‌లకు ఎర్ర జెండాలు కట్టుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ర్యాలీ నిర్వహించారు. 'అసమానతలు లేని అభివద్ధి కోసం' సిపిఎం ఆధ్వర్యంలో పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో అక్టోబర్ 30న ప్రారంభమైన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర ఏలూరు మీదుగా కష్ణాజిల్లాలోకి ప్రవేశించింది. ఈసందర్భంగా బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ వద్ద యాత్రా బృందానికి సిపిఎం, ప్రజా సంఘాల నేతలు, కార్యకర్తలు ఎదురేగి ఘన స్వాగతం పలికారు. సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ రఘు, కళ్లం వెంకటేశ్వరరావు, టి.వి.లక్ష్మణస్వామి తదితరులు బస్సు యాత్ర బృందం నేతలకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందించారు. అనంతరం యాత్ర బందంతో బైక్‌ర్యాలీ కొనసాగింది. ఈ యాత్ర ఉంగుటూరు, ఎలుకపాడు, నాగవరప్పాడు, వెన్నూతల మీదుగా గన్నవరం చేరుకుంది. యాత్ర బృందంపై ఆయా గ్రామాల్లో పార్టీ శ్రేణులతోపాటు మహిళలు పూలవర్షం కురిపించారు. యాత్రకు నేతృత్వం వహిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బాపులపాడు మండలం వీరవల్లి, ఉంగుటూరు మండలం తేలప్రోలు, మండల కేంద్రమైన గన్నవరం వద్ద పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం యాత్ర గన్నవరం, గూడవల్లి మీదుగా విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు రింగ్ సెంటరుకు చేరుకుంది. అక్కడ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత రామవరప్పాడు ఫ్లైవోవర్, అజిత్‌సింగ్‌నగర్, సత్యనారాయణపురం మీదుగా విజయవాడ లెనిన్ సెంటరుకు చేరుకుంది. అక్కడ ముగింపు సభ నిర్వహించారు. జంక్షన్, గన్నవరంలో స్వాగతం పలికిన వారిలో సిపిఎం నాయకులు బేతా శ్రీనివాసరావు, అజ్మీరా వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, మల్లంపల్లి జయమ్మ, కళ్లం రాంబాబు, కె.ఏసుదాసు, బెజవాడ తాతబ్బాయి, కడవకొల్లు రామరాజు, పిల్లి రాజారావు, అబ్దుల్ బారీ, నల్లి ఆంజనేయులు తదితరులు ఉన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు అభ్యుదయ గేయాలు ఆలపించారు. పలు నృత్య రూపకాలను ప్రదర్శించారు.

జోరు వానలోనూ రామవరప్పాడు వద్ద ఘన స్వాగతం

సాయంత్రం రామవరప్పాడు వద్ద సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీదేవి, సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, నాయకులు కె.దుర్గారావు తదితరులు యాత్ర బృందానికి పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. జోరు వానను సైతం లెక్కచేయకుండా అక్కడ నుండి బైక్ ర్యాలీగా సింగ్‌నగర్, సత్యనారాయణపురం మీదుగా నగరంలోని లెనిన్ సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం లెనిన్ సెంటర్‌లో డివి కృష్ణ అధ్యక్షతన ముగింపు సభ జరిగింది. అనంతరం బస్సు యాత్రలో పాల్గొన్నవారికి, కళాకారులను సన్మానించారు.

ప్రజల జీవనం దుర్భరం

- మల్లవల్లి పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలేవీ ?
- ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రలో వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కృష్ణా, విజయవాడ ప్రతినిధులు, గన్నవరం

కృష్ణాజిల్లాను దేశంలోనే అత్యంత అభివద్ధి చెందిన జిల్లాగా చెబుతారని, కానీ ఈ జిల్లాలో ఎక్కడ చూద్దామన్నా అభివృద్ధి కనిపించడంలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటలో అక్టోబర్ 30వ తేదీన ప్రారంభమైన సిపిఎం ప్రజారక్షణభేరి బస్సు యాత్ర బుధవారం విజయవాడలో ముగిసింది. ఈ సందర్భంగా విజయవాడ, హనుమాన్ జంక్షన్, గన్నవరంల్లో జరిగిన సభల్లో శ్రీనివాసరావు మాట్లాడుతూ మల్లవల్లి పారిశ్రామిక వాడలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని, బీహార్, ఛతీస్‌ఘడ్ కార్మికులను తీసుకువచ్చి అతి తక్కువ వేతనాలకు పనులు చేయించుకుంటున్నారని చెప్పారు. స్థానికులకు 75 శాతం ఉద్యోగ అవకాశాలు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిఒ తెచ్చినా మల్లవల్లి ప్రాంత పరిశ్రమల్లో 10 శాతం కూడా స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. కౌలు రైతుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. డెల్టాలో, మెట్టలో కరువు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దేశంలో మోడీ బలమైన నాయకుడని పవన్ అంటున్నారని, మోడీతో జతకట్టి రాష్ట్రాన్ని ధ్వంసం చేయాలనుకుంటున్నారా అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. రాష్ట్రానికి కీడుచేస్తూ విశాఖ ఉక్కును మూయడమో, అమ్మడమో చేస్తామని చెబుతున్న మోడీని వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు పల్లకీలో మోస్తున్నాయని విమర్శించారు. బిజెపి పల్లకీ మోసే పార్టీలకు వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

పుచ్చలపల్లి సుందరయ్య నడియాడిన నేల పులకించాలి
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోరాటాల పురిటిగడ్డ సీతంపేట మండలంలో ప్రారంభమై అల్లూరి సీతారామరాజు నడవాడిన నేలపై పర్యటన పూర్తి చేసుకుని పుచ్చలపల్లి సుందరయ్య నడయాడిన నేలమీదకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పోరాటమంటేనే గుర్తుకు వచ్చే నేల గన్నవరం అని గుర్తుచేశారు. పోలీసు తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి నిలిచిన చింతపల్లి పాపారావు, అట్లూరి శ్రీమన్నారాయణ, ఇరుగు నోబుల్, జాస్తి బసవరావు వంటి మహనీయులు ఈనేలమీద ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తూ ప్రాణాలర్పించారన్నారు. అలాంటి వీరుల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ఎర్ర జెండా ప్రజల పక్షాన పోరాడుతోందన్నారు.

సామాజిక న్యాయం ఆచరణలో చూపాలి
సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సురేంద్ర

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపాలన్నారు. దళితవాడలు, గిరిజన ప్రాంతాల్లో శ్మశాన వాటికలకు భూములు కేటాయించాలన్నారు. సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.నాగమణి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓట్ల కోసం మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిందన్నారు. ఈ బిల్లు 2029లో అమలులోకి వస్తుందని చెప్పడం బిజెపి మోసానికి నిదర్శనమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎం.సూర్యనారాయణ మాట్లాడుతూ మోడీ పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. విజయవాడ, బాపులపాడు, గన్నవరంలో జరిగిన సభలకు సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, ఆయా మండలాల కార్యదర్శులు బేతా శ్రీనివాసరావు, మల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈసభల్లో కష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, కార్యదర్శి వర్గసభ్యులు ఆర్.రఘు, టి.వి.లక్ష్మణస్వామి, కళ్లం వెంకటేశ్వరరావు, పార్టీ మండల నాయకులు మల్లంపల్లి జయమ్మ, అజ్మీర వెంకటేశ్వరరావు, ఎన్.ఆంజనేయులు, అబ్దుల్ భారీ తదితరులు పాల్గొన్నారు.

యాత్రలో మాట్లాడుతున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి నరసింహారావు, కళారూపాల ద్వారా ప్రజల్ని చైతన్యం చేస్తున్న కళాకారులు

సమస్యలపై వినతిపత్రాన్ని అందజేస్తున్న ముఠా కార్మికులు

విజయవాడకు చేరిన యాత్ర బృందానికి స్వాగతం పలుకుతున్న నాయకులు, కళాకారులకు సన్మానం

మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : మాజీ సైనికుల సమస్యల పరిష్కరించేందుకు జిల్లా సైనిక బోర్డు కృషి చేస్తుందని, నగరంలో మాజీ సైనికుల సంక్షేమ భవన నిర్మాణానికి స్థల సేకరణతో పాటు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల భర్తీలో మాజీ సైనికులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా సైనిక బోర్డు చైర్మన్ మరియు జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జిల్లా సైనిక బోర్డు సమావేశం బుధవారం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు బోర్డు అధ్యక్షులు మరియు జిల్లా కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ సైనికుల కోటా కింద గతంలో జిల్లాకు చెందిన మాజీ సైనికులు, వారి భార్యలకు కేటాయించిన అసైన్డ్ వ్యవసాయ భూములను క్రమబద్దీకరించడంలో ఎదురైన సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకు అవసరమైన ఆదేశాలను సంబంధిత అధికారులకు జారీ చేస్తామన్నారు. భూముల క్రమబద్దీకరించి రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించేందుకు మాజీ సైనికులకు కేటాయించిన భూములకు సంబంధించి ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. మాజీ సైనికుల సంక్షేమ భవనాన్ని నిర్మించేందుకు అవసరమైన స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ రెవెన్యూ అధికారులకు సూచించారు. మాజీ సైనికులకు ఆస్తి పన్ను చెల్లింపులలో కల్పిస్తున్న రాయితీని కొనసాగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ సైనికుల సంబంధించి సిఎస్‌డి క్యాంటీన్, ఎక్స్ సర్వీస్‌మెన్ కాంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్ పాలిక్లినిక్‌లను ప్రస్తుతం అద్దె భవనంలో నిర్వహిస్తున్నామని, వీటికి సొంత భవనం నిర్మించుకునేందుకు అవసరమైన భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ సంస్థల నందు భర్తీ చేయనున్న శాశ్వత, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాల మాజీ సైనికులకు కల్పించిన ప్రాధాన్యతను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ సంక్షేమ నిధి (ఫ్లాగ్ డే) దేశ రక్షణకు, ప్రజల ప్రాణ రక్షణకు అహోర్నిసలు పనిచేస్తూ జీవితాలను త్యాగం చేస్తున్న త్యాగధనులైన సైనికుల సంక్షేమ నిధికి విరివిగా విరాళాలను సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో డ్వామా, మెప్మా, డిఆర్‌డిఏ శాఖలకు చెందిన ప్రాజెక్టు డైరక్టర్లు ప్రత్యేక చొరవ తీసుకుని అందించిన విరాళాలను స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన ప్రభుత్వ శాఖల అధికారులు విరాళాల సేకరణకు కృషి చేయాలని సూచించారు. మాజీ సైనికులకు స్వయం ఉపాధి పథకం కింద నైపుణ్య శిక్షణను అందించి ఉపాధి అవకాశాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల అధికారి లీడ్ బ్యాంక్, స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ మేనేజర్లకు ఆదేశించారు. మున్సిపల్, పంచాయితీ కాంప్లెక్స్‌లలో ఏర్పాటు చేసిన షాపులలో మాజీ సైనికులు వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ఐదు శాతం షాపులను కేటాయించే ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపేలా చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో ప్రత్యేక మోనిటర్ సెల్‌ను ఏర్పాటు చేసేందుకు సాధ్య సాధ్యాలను పరిశీలిస్తామన్నారు. గతంలో జిల్లా ప్రజలకు విశిష్ట సేవలందించి ప్రజా కలెక్టర్‌గా మన్నలను అందుకున్న మేజర్ ఎవిఎస్ రెడ్డి కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.

సైనిక బోర్డు సమావేశంలో సైనిక సంక్షేమ అధఇకారిణి బోర్డు కార్యదర్శి డా. కె. కళ్యాణ వీణ, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ వి నాగేశ్వరరావు, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ శకుంతల, తిరువూరు ఆర్‌డివో కె. మాధవి, జిల్లా పరిశ్రమల అధికారి ఎ. సుధాకర్, సాంఘీక సంక్షేమ అధికారిణి బి. వి. విజయభారతి, ఖజానా అధికారి రెహమాన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ యం ప్రియాంక, కమిటీ సభ్యులు కె కె నరసింహారావు, జి. శివనాగేశ్వరరావు, ఇ ఫణి పూర్ణచంద్రరావు, వి. మురళి కృష్ణ తదితరులు ఉన్నారు.

మహిళా, శిశు సంక్షేమ శాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లా మహిళాభివద్ధి శిశు సంక్షేమ శాఖలో కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ పార్ట్‌టైం పద్ధతిలో 32 పోస్టుల భర్తీ చేయనున్నామని, అర్హులైన అభ్యర్థులు ఈనెల 21వ తేదిన దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ (ఐసీపీఎస్) నందు ఆరు పోస్టులు భర్తీ చేయనున్నామని వీటిలో ఒక జిల్లా బాలల సంరక్షణ అధికారి, ఒక సంరక్షణ అధికారి, ఒక లీగల్ కమ్ ప్రొబేషన్ అధికారి, ఒక అసిస్టెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీసీపీయూ), ఒక అకౌంటెంట్, ఒక అవుట్‌రీచ్ వర్కర్ పోస్టులతో పాటుతో పాటు స్పెషలైజ్డ్ ఎడాప్షన్ ఏజెన్సీ (శిశు గహ) నందు 11 పోస్టులు మహిళా అభ్యర్థులతో భర్తీ చేయనున్నామని వీటిలో ఒక మేనేజర్/కోఆర్డినేటర్, ఒక సోషల్ వర్కర్, ఒక ఏఎన్ఎం (నర్సు), ఒక పార్ట్‌టైం డాక్టర్, ఒక చౌకీదార్ (వాచ్‌మ్యాన్), ఆరు ఆయా పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. బాలసదనం నందు 15 పోస్టులు మహిళా అభ్యర్థులతో భర్తీ చేయనున్నామని వీటిలో ఒక స్టోర్ కీపర్ కం అకౌంటెంట్, రెండు కుక్, రెండు హెల్పర్, రెండు హౌస్ కీపర్, రెండు పార్ట్ టైం ఎడ్యుకేటర్, రెండు ఆర్ట్ మరియు క్రాఫ్ట్ కం మ్యూజిక్ టీచర్ పార్ట్‌టైం, రెండు పీటీ ఇన్‌స్ట్రక్టర్ కం యోగా టీచర్ పార్ట్‌టైం, రెండు హెల్పర్ కం నైట్‌వాచ్‌వుమెన్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. సంబంధిత ఉద్యోగ్యల కొరకు ధరఖాస్తు చేసుకునే అభ్యర్థి వయసు ఈ ఏడాది జులై ఒకటవ తేది నాటికి 35 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ntr.ap.gov.in వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను గజిటెడ్ అధికారితో అటెస్ట్ చేయించి అవసరమైన ధ్రువపత్రాల నకళ్లను జతచేసి విజయవాడ సమీపంలోని కానూరు, కార్మెల్ చర్చి ఎదురు రోడ్, నందు గల జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి జి. ఉమాదేవి వారి కార్యాలయంలో ఈనెల 21 తేదీ సాయంత్రం 5 గంటల లోపు సమర్పించాలన్నారు. దరఖాస్తులు పరిశీలించి అర్హులైన అభ్యర్థులను జిల్లా ఎంపిక కమిటీ ఇంటర్వ్యూకి పిలుస్తుందని జిల్లా కలెక్టర్ డిల్లీరావు ఆ ప్రకటనలో తెలిపారు.

తప్పొకరిది...శిక్ష మరొకరికి

సిబ్బందిని బలిపశువు చేస్తున్న ఆర్‌టిసి యాజమాన్యం

ప్రజాశక్తి - విజయవాడ : తప్పు ఒకరిదయితే...శిక్ష మరొకరికి అన్నట్లుగా తయారయింది ఎపిఎస్‌ఆర్‌టిసిలో పరిస్థితి. రిమార్క్ ఉన్న బస్సును చేతికిచ్చి...ప్రమాదం తర్వాత యాజమాన్యం తన తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఆర్టీసి డ్రైవర్ ప్రకాశంను బలిపశువును చేశారనే విమర్శలు తోటి కార్మికుల నుండి వినిపిస్తోంది. ప్రమాదానికి గురైన ఎపి16జెడ్ 0245 ఆటో నగర్ డిపోకు చెందిన మెట్రో లగ్జరీ ఎసి బస్సు. ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ విధానంలో నడిచే ఈ బస్సు యాక్సిడెంట్ అనంతరం విజయవాడ మెయిన్ డిపోకు తరలించిన తరువాత అక్కడ పలువురు డ్రైవర్లు పరిశీలించగా..."బస్ రిమార్క్" బయటపడినట్లు తెలిసింది. సహజంగా ఏ వాహనానికైనా ఎక్సిలేటర్ ఏ స్థాయిలో పుషింగ్ ఇస్తే అంతే స్థాయిలో స్పీడ్‌గా వెళ్తుంది. కానీ యాక్సిడెంట్‌కు గురైన ఈ బస్సుకు ఎక్సిలేటర్ మీద తేలికగా కాలు మోపినా, చేయి పెట్టినా ముందుకు స్పీడ్‌గా వెళుతోందని పలువురు సీనియర్ డ్రైవర్లు చెబుతున్నారు. అంతేగాక ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్ విధానంలో పని చేసే ఈ బస్సును నడపడానికి డ్రైవర్ శివయ్యకు తగిన స్థాయిలో శిక్షణ కూడా ఇవ్వలేదని తోటి డ్రైవర్లు వ్యక్తం చేస్తున్నారు. సిక్‌లో ఉన్నందున పలువురు డ్రైవర్లకిచ్చిన శిక్షణా కాలంలో డ్రైవర్ శివయ్య ట్రైనింగ్‌లో లేడని తెలిసింది. కేవలం ఒకటి, రెండు రోజులు మాత్రమే ఈ బస్సును నడిపై దానిపై అవగాహన కల్పించి, ఆయన చేతికి అప్పగించారని, అంతేగాక బస్సు కండీషన్‌కూడా సరిగా లేదని ఉద్యోగులు వ్యక్తం చేస్తున్నారు. కొత్త సిస్టమ్‌లో ఉన్న బస్సు సర్వీసుపై సరైన అవగాహన వచ్చేంత వరకు సదరు డ్రైవర్‌కు యాజమాన్యం శిక్షణ ఇవ్వాల్సి ఉండగా, మొక్కుబడి శిక్షణ అన్నట్లుగా శివయ్యకు ఇచ్చేసి యాజమాన్యం చేతులు దులుపుకుంది. బస్సుకున్న రివర్స్, ఫ్రెంట్, న్యూట్రల్, గేర్ వీటిపై డ్రైవర్ కు పూర్తి స్తాయిలో శిక్షణ ఇవ్వలేదు. ప్రమాదం జరిగిన తరువాత యాజమాన్యం చేసిన తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఏదో ఒక విధంగా డ్రైవర్‌పై మోపడం పట్ల యూనియన్లు భంగుమంటున్నాయి. విజయవాడ సిటీతో పాటు ఎన్‌టిఆర్ జిల్లాలో ఉన్న డిపోల్లో ప్రధానంగా సర్వీసులకు మరమ్మతు పనులు చేయించాలంటే స్పేర్‌పార్ట్స్ కొరత తీవ్రంగా ఉంది. ముందుగా అందరూ ఊహించినట్లుగానే పిఎన్ బస్‌స్టేషన్‌లోని బస్సు ప్రమాదంలో ముగ్గురు మృత్యువాత పడిన ఘటనకు బాధ్యుణ్ని చేస్తూ బస్సు డ్రైవర్ శివయ్యపై వేటు వేశారు. సస్పెండ్‌చేశారు. కానీ ఆర్టీసిలో నెలకొన్న పరిస్తితిని పరిశీలిస్తే కర్ణుడి చావుకు నూరు కారణాలన్నట్లు ఆర్టీసి చిక్కిపోవడానికి, తరుచూ ప్రమాదాలు జరగడానికి ముఖ్యకారణం ఒక్క కొత్త బస్సును కూడా కొనుగోలు చయడం లేదు. అన్నింటికీ తారకమంత్రం అన్నట్లుగా హైయ్యర్ బస్సులను ఎక్కువుగా అద్దెకు తీసుకుంటూ వాటినే నడుపుతున్నారు. ప్రభుత్వంలో ఆర్టీసి విలీనం అయిన తరువాత కనీసంగా కూడా స్పేర్‌పార్ట్స్‌ను కొనుగోలు చేస్తున్న దాఖలాలు ఉండటం లేదని ఆయా డిపోల్లోని గ్యారేజి వర్కర్లు వివరిస్తున్నారు. మంచి బ్రేకులు, కాంతివంతమైన లైట్లు, ఫ్రెంట్ గ్లాస్ తదితర స్పేర్‌పార్ట్స్ కనీస స్థాయిలో కూడా కొనుగోలు చేయరని తెలుస్తుంది. గ్లాస్‌కు చిన్న పాటి క్రాక్ జరిగితే కర్ణాటక రాష్ట్రం వాటిని తొలగిస్తుందని , కానీ ఇక్కడ మాత్రం వాటినే వినియోగిస్తుంటారని పేర్కొన్నారు. బ్రేక్ వద్ద ఎయిర్ లీకేజిలు అరికట్టాల్సి ఉన్నా, డబ్బులు అవుతాయోమోనని వాటిని పట్టించుకోవడం లేదనే విమర్శ వినిపిస్తుంది. బ్రేక్ బ్లామ్ విజయవా మెయిన్ డిపోలోనే 60 సర్వీసులకు గానూ 40 సర్వీసులకు బ్రేక్ సమస్యగానే ఉందని డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.స్టీరింగ్, టైర్లు కూడా నాశిరకంగా ఉంటున్నాయని దిగువ స్తాయి అధికారులు వివరిస్తున్నారు. ఆయా బస్‌స్టేషన్లలో సరైన సెక్యూరిటీ ఉండటం లేదు. దెబ్బతిన్న డ్రమ్ములు తీసివేసి,వాటి మరమ్మతులకు ఫౌండ్రి వద్దకు పంపించాలి. కానీ ఇక్కడే మెరుగుపేపరు పెట్టి రుద్ది మరలా ఫిట్‌చేస్తారనే విమర్శ లేకపోలేదు. కార్మికుల పని గంటలు, వారికి వైద్యం గగన కుసుమంగా తయారయింది. నెలకు రూ. డబ్బులు కట్ చేసుకుంటున్నా పూర్తి స్తాయిలో వైద్యం అందుబాటులో లేక బయట కార్పొరేట్ వైద్యశాలలకు లక్షల రూపాయలు వెచ్చించాల్సి వస్తోందని డ్రైవర్లు, క్లీనర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాస్ పోర్ట్ పోయినది

గన్నవరం సాయి నగర్ కాలనీకి చెందిన మల్లెల శ్రీనాధ్ పాస్ పోర్ట్ నెంబర్ **E4907740** గన్నవరం సెంటర్ లో 20.10.2023 న జిరాక్స్ నిమిత్తం తీసుకు వెళ్ళిన సమయంలో పోయినది. అది ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది ఫోన్ నెంబర్ కు తెలియజేయగలరు

9705240004

Notice
IN THE COURT OF THE HON□BLE I ADDL.DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No: 696 / 2023

Between:
Tolusuri Jayamma and Another ....Petitioners
And
Kasimala Vajraiah and Others ....Respondents

To,
R-2: Kasimala Kumari, W/o.Vajraiah, R/o.Door No.6-115, Rayanapadu, Vijayawada Rural, Krishna Dist.
(Owner of the Motor Cycle Bearing No: AP 39 DA 2686 as per policy)

పై నెంబరు O.P లోని పిటీషనర్లు యాక్సిడెంటుకు నష్టపరిహారము కోరుచూ పిటిషన్ దాఖలు చేయగా సదరు O.P. లో రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెయజేయమని ది:14-11-2023 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 14-11-2023

దొడ్డక బ్రహ్మయ్య,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి చిలకలూరిపేట వారి కోర్టులో
ఓ.ఎస్.నం. 45/ 2021 బిట్వీన్

శోరెడ్డి మల్లేశ్వరి ...వాది
ఎదురి
చేరెడ్డి బాయిపు రెడ్డి మరియు వగైరాలు ...ప్రతివాదులు

3 చేరెడ్డి పావని అలియాస్ తులాబందుల పావని భర్త ప్రదీప్, రాజుపేట, సాయి అపార్ట్మెంట్, ముత్యం గుడి దగ్గర, మచిలీపట్నం గ్రామము మరియు మండలం కృష్ణాజిల్లా..
4 చేరెడ్డి రామకృష్ణా రెడ్డి తండ్రి మస్తాన్ రెడ్డి(లేట్) రాజుపేట, సాయి అపార్ట్మెంట్స్, ముత్యం గుడి దగ్గర, మచిలీపట్నం గ్రామం మరియు మండలం, కృష్ణాజిల్లా

పై నెంబర్ గల దావా నందు మీరు 3 మరియు 4 ప్రతివాదులు అయి ఉన్నారు. శ్రీ కోర్టు నుండి దావా సమను లు మీకు ఎన్ని పర్యాయములు పంపి నను బుద్ధి పూర్వకము గానే తీసుకొన కుండా కాలయాపన చేయు చున్నారు. అందు వలన శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ దావా తేదీ 17. 11. 2023న వాయిదా అయి ఉన్నదని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడ మైనది. సదరు వాయిదా రోజున ఉదయం గం.10.30 ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీల్ ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలను తెలియపరచ వలయును. లేనిచో ఈ ధావాను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడ మైనది.

వాయిదా తేదీ: 17- 11 - 2023

పోతుల వెంకటేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది,
చిలకలూరిపేట,
సెల్ నం..9440207917.

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో : చోడవరం
M.O.P. 280 / 2022

బిట్వీన్:
యర్రంశెట్టి శేఖర్ వగైరాలు . . . పిటిషనర్లు
అండ్:
కొల్లి రాజేంద్రకుమార్ వగైరాలు . . . రెస్పాండెంట్లు

నోటీసు

టు:
రెస్పాండెంటు నెం.1:
కొల్లి రాజేంద్రకుమార్, తండ్రి వెంకటేశ్వరరావు, డో.నెం. 49-3-102, గాంధీజీకోలనీ, గుణదల, విజయవాడ (అర్బన్)

పై నెంబరు కేసులో నష్టపరిహారం రాబట్టుటకోరి పిటిషనర్లు మీ పై కేసు వేసినారు. కాగా పైకేసులో కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **తేది:05-12-2023కి** వాయిదా వేసియున్నారు. కావున పై దినమున మీరు **ఉదయం గం.10-30 ని॥లకు** స్వయంగా గానీ లేదా వకీలుగారి ద్వారా గాని పై తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనియెడల పై పిటిషన్‌లో మీకు ఎటువంటి ఆక్షేపణలు లేవని భావించి శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు తీర్మాణించెదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఆదేశాల మేరకు)

పి.లక్ష్మణరావు,
బి.డి.వి.ప్రసాద్, న్యాయవాదులు,
విశాఖపట్నం. సెల్: 9440633565

Notice
IN THE COURT OF THE HON□BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.No: 253/2015

Between:
Andhra Pradesh Capital Region Development Authority, Vijayawada (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner ...Appellant
And
Perla Krishna Murthy & Others ...Respondents

To,
R-4: Motha Prathima Priyadarshini, D/o. B.V.Prasanna Kumar,
R-5: Perikala Prasanthi, D/o.Late B.V.Prasanna Kumar,
R-6: Bollapalli Sandeep, S/o.Late B.V.Prasanna Kumar,
All are R/o.Door No:40-9/4-2/1, Plot No:103A, Municipal Employees Colony, Opp.Pinnamaneni Poly Clinic, Patamata,Vijayawada.

పై నెంబరు అప్పీలు పిటీషనులో 4 నుండి 6వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 22-11-2023 న ఉ.గం.10-30 ని.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:22-11-2023

పసుపులేటి నరసింహారావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట, గుంటూరు
సెల్:9848334346

విద్యుత్ బిల్లులపై అపోహలు వీడాలి : ఇఇ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : విద్యుత్ బిల్లులపై ఆక్వా రైతులు అపోహలు విడనాడాలని, కొంత మంది కావాలనే రైతులలో లేనిపోని అపోహలు కలుగజేస్తున్నారని మచిలీపట్నం ఎలక్ట్రికల్ ఈఈ భాస్కరరావు తెలిపారు. బుధవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 9,890 ఆక్వా సర్వీసులు వున్నాయని, దీనికి సంబంధించి 4,480 సర్వీసులు ఆక్వా జోన్ లో 10 ఎకరాల లోపు వుండే రైతులు 1.50 పైసలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నెలకు ఆరు కోట్ల వక లక్ష సబ్సిడి ఇస్తున్నామని అన్నారు.విద్యుత్ వినియోగించుకున్న 30రోజుల తరువాత వినియోగ దారునికి బిల్లు ఇస్తున్నామన్నారు. ట్రూ అప్ చార్జీలు 2014–15 నుండి 2018–2019 సంవత్సరాలలో వినియోగించుకున్న యూనిట్లకు, ఒక్కొక్క యూనిట్ కు గాను 0. 22 పైసలు చొప్పున లెక్కించి ఆ మొత్తాన్ని 36 వాయిదాలలో వినియోగ దారునికి సర్దుబాటు చార్జీలుగా వేస్తున్నట్లు వివరించారు.

ధాన్యం సేకరణకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి–పెదపారుపూడి : త్వరలో ధాన్యం సేకరణ ప్రారంభం కానుందని, ఇందుకోసం పటిష్టవంమైన ఏర్పాట్లు చేసినట్లు తాసిల్దార్ వి నాగభూషణం అన్నారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో 2023 –24 ఖరీఫ్లో ధాన్యం సేకరణపై రెవిన్యూ సిబ్బంది, సివిల్ సప్లై వ్యవసాయం మార్కెటింగ్ రవాణా కోపరేటివ్ అధికారులకు అవగాహన సదస్సులో తాసిల్దార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత ఏడాది ధాన్యం సేకరణలో ఎదురైన సమస్యలు పునరావతం కాకుండా ఖరీఫ్లో ధాన్యం సేకరణకు పటిష్టవంతమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అలాగే ధాన్యం మద్దతు ధర గ్రేడ్ ఏ రకం దాన్యం కింటాలు రూ 2203 కామన్గా రకం కింటాలు రూ 2183 గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో ఆంజనేయులు వీఆర్వోలు చాట్ల అజయ్ కుమార్ ,ప్రసాద్, భగవంతురావు ,నాగరాజు, వాసు,సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి–పమిడిముక్కల : పామర్రు నియోజక వర్గంలో జరిగే సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని పమిడిముక్కల వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్ అన్నారు. మండలంలోని తగినపర్రు గ్రామంలో బుధవారం ఆయన మాట్లాడుతూ పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్కుమార్ సారధ్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ మంత్రుల ఆధ్వర్యంలో జరిగే ఈబస్సు యాత్రను ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మంగినపూడి బీచ్ అభివృద్ధికి చర్యలు :కలెక్టర్

ప్రజాశక్తి–మచిలీపట్నంరూరల్ : జిల్లా కేంద్రం మచిలీపట్నంనకు సమీపంలో గల మంగినపూడి బీచ్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఆయన మంగినపూడి బీచ్ ను సందర్శించారు. బీచ్ ప్రవేశ మార్గం వద్దకు చేరుకొని పరిసరాలను పరిశీలించి బీచ్ ను అభివృద్ధి చేసేందుకు సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యత కలిగిన మంగినపూడి బీచ్ ను పర్యాటక ప్రాంతంగా రూపుదిద్దేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. ముందుగా అంచనాలు రూపొందించి మరుగుదొడ్ల నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. బీచ్ సందర్శనకు వచ్చే వాహనాలకు అనువుగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రకాలను బట్టి పార్కింగ్ రేట్ల ధరలను నిర్ణయించి వసూలు చేయాలని, వచ్చిన నిధులను బీచ్ అభివృద్ధికి ఉపయోగించుకోవాలని చెప్పారు. బీచ్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రవేశ మార్గం మొదలుకొని అవసరమైన చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. జిల్లా పర్యాటక అధికారి ఆర్.అరుణ, పర్యాటక మేనేజర్ రామ లక్ష్మణ్, డ్వామా పీడీ జీవీ సూర్యనారాయణ, పరిశ్రమల శాఖ జీఎం ఆర్.వెంకట్రావు, బందరు తహసిల్దార్ శ్రీవిద్య, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు మోటార్ల ఏర్పాటు : వెనిగండ్ల

మోటార్లు ప్రారంభిస్తున్నవెనిగండ్ల రాము

ప్రజాశక్తి – గుడివాడ : నందివాడ మండలం చిన్న లింగాలలో రైతుల సాగునీటి ఎద్దడి తీర్చేందుకు టిడిపి నాయకులు వెనిగండ్ల రాము తన సొంత నిధులతో మోటార్లను ఏర్పాటు చేశారు. బుధవారం రైతుల కోరిక మేరకు ఏర్పాటు చేసిన మోటర్లను వెనిగండ్ల రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోటార్లు ఏర్పాటుతో 1160 ఎకరాల వరి, 150 ఎకరాల ఆక్వా సాగులోకి వస్తుందన్నారు. పొనుకుమాడు కాలువ నుంచి సాగునీరు అందక పోవడంతో చినలింగాల పంట పొలాలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారన్నారు. రైతులంతా సాగునీరు కోసం లిఫ్ట్ ఏర్పాటుకు సాయం అడుగగా రైతుల కష్టం చూడలేక లిఫ్ట్ ఏర్పాటుకు తన వంతు సాయం చేశానన్నారు. ఈ లిఫ్టు ఏర్పాటు ద్వారా రైతులు మూడు పంటలు వేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసం చినరాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొలకలేటి సతీష్, ఆత్మూరి రమణ, ఆత్మూరి మనోజ్, ఆత్కూరి ఆంజనేయులు, కొలకలేటి బసవరాజు పాల్గొన్నారు.

బలవంతంగా టిడిపి కండువా కప్పారు

- వైసిపి నేత బేతపూడి సురేష్

ప్రజాశక్తి–హనుమాన్జంక్షన్ : బాపులపాడు మండలం పెరికేడు గ్రామ వైసిపి నాయకుడు బేతపూడి సురేష్ గన్నవరం నియోజవర్గం టిడిపి ఇంచార్జి యార్లగడ్డ వెంకట్రావుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై టిడిపి కండువా బలవంతంగా కప్పారని తాను ఎప్పటికీ ఎమ్మెల్యే వంశీ వెంటే నడుస్తానని కావాలనే టీడీపీ వారు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బేతపూడి సురేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెరికేడు గ్రామంలో పర్యటించడానికి వచ్చిన యార్లగడ్డ వెంకట్రావు తన వద్ద పనిచేసిన వ్యక్తి తన స్నేహితుడు అయినా తుంగం సాల్మన్ రాజు కుటుంబాన్ని యార్లగడ్డ పరామర్శించి ఆర్థిక సహాయం అందిస్తున్నారని వారి కుటుంబం తనకు ఫోన్ చేయగా అక్కడికి వెళ్లిన తనపై బలవంతంగా టిడిపి కండువా కప్పారని మండిపడ్డారు. తాను ఎప్పటికీ ఎమ్మెల్యే వంశీ అభిమానిని, ఆయన వెంటే నడుస్తానని అన్నారు.

విద్యాభివృద్ధికి కృషి చేయాలి : డిఇఒ

ప్రజాశక్తి–ఉయ్యూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి తాహేరా సుల్తానా అన్నారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బుధ వారం ఉయ్యూరు ఎడ్యుకేషనల్ డివిజన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెంచి అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలన్నారు. గుడివాడ ఉపవిద్యా శాఖ అధికారి పద్మారాణి, ఉయ్యూరు మండల విద్యాశాఖ ధికారి –2 సుధారాణి, పెనమ లూరు మండల విద్యాశాఖ అధికారి కనకమహాలక్ష్మి, పెదపారుపూడి, పమిడిముక్కల, తోట్లవల్లూరు, కంకిపాడు మండల విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజా రక్షణ భేరి కరపత్రాల పంపిణీ

మచిలీపట్నంలో..

కోడూరులో...

ప్రజాశక్తి–కలక్టరేట్ (కృష్ణా) : నవంబర్ 15 న విజయవాడలోని సిపిఎం ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ మచిలీపట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ డివిజన్ బుట్టాయిపేటలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, సిపిఎం జిల్లా కమిటీలు సభ్యులు సిహెచ్ రాజేష్, సిపిఎం కమిటీ సభ్యులు సిహెచ్ జయ రావు మహిళా పార్టీ శాఖ సభ్యులు టీ చాందిని, ఎం పద్మావతి, మాదాల రాధిక, ఎస్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి ఎస్ ఎస్ నారాయణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి–ఉయ్యూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు నిరసిస్తూ నవంబర్ 15వ తేదీఖున చలో విజయవాడ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటి యు మండల కార్యదర్శి సజ్జ బాలగంగాధర్ అన్నారు. బుధవారం ఉయ్యూరు లోనే ఉయ్యూరు కంకిపాడు ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం సిఐటియు ఆఫీసులో ఏర్పాటు చేశారు. సిఐటియు నాయకులు సీనియర్ నాయకులు రత్నం భాస్కరరావు బి రాజేష్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శివశక్తి చంటి తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర గుడివాడ రాక

ప్రజాశక్తి – గుడివాడ : ప్రజల సమస్యల పరిష్కారం కోసం అర్జీలు మెమొరండాలు స్వీకరిస్తూ ప్రజారక్షణ బేరి బస్సు యాత్ర గురువారం గుడివాడ చేరుకోనుందని సిపిఎం పార్టీ గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి అన్నారు. బుధవారం గుడివాడ సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు బంటుమిల్లి నుంచి గుడివాడలోకి ప్రవేశించనుందన్నారు. ప్రజాశక్తి–కోడూరు : ప్రజారక్షణ బేరిని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం కోడూరు మండలంలో ప్రత్యేక వాహనంతో సిపిఎం నాయకులు ప్రచారాన్ని చేపట్టారు. కోడూరు మండల సిపిఎం పార్టీ నాయకులు పోలాబత్తిన మోహన్ రావు స్థానిక సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల్లో 99 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి – మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్యకళాపీఠంలో ఈఏడాది జులై 28 నుంచి 30వ తారీఖు వరకు జరిగిన ప్రాక్టికల్ పరీక్షల్లో డిప్లమోలో 99 శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు. ఆయన తన ఛాంబర్ లో బుధవారం విలేకరులతో దీని గురించి వివరాలు తెలిపారు. రెండు సంవత్సరాల డిప్లమో కోర్సుకూ 2022–2023 విద్యా సంవత్సరంలో పరీక్షలకు 11 మంది హాజరవగా ఒకరు తప్పారని దీనిలో ప్రథమ శ్రేణులు నలుగురు, ద్వితీయ శ్రేణిలో ఐదుగురు, తతీయ శ్రేణిలో ఒకరు పాసైనట్లు తెలిపారు. అలాగే నాలుగు సంవత్సరాల సర్టిఫికెట్ కోర్స్ కి 25 మంది హాజరవగా 23 మంది పాసైయ్యారని, ఇద్దరు తప్పినట్లు వివరించారు. ఈయనతో పాటు డిప్లమో, సర్టిఫికెట్ కోర్సు అధ్యాపకులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింత రవి బాలకృష్ణ పాల్గొన్నారు.

సాగునీటి ఇబ్బందులు తొలగిస్తాం : యార్లగడ్డ

ప్రజాశక్తి–హనుమాన్జంక్షన్: తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సాగునీటి ఇబ్బందులు తొలగిస్తామని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. బుధవారం సాయంత్రం బాపులపాడు మండలం రామన్నగూడెం, వైకుంఠ లక్ష్మీపురం, కాకులపాడు, కానుమోలు గ్రామాల్లో బాబు షురిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ శ్రేణులతో కలిసి ఆయన గ్రామ వీధుల్లో పర్యటిస్తూ టీడీపీ ప్రభుత్వంలో ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ది చేకూరనుందో తెలియజేతూ భవిష్యత్తు గ్యారంటీ బాండ్లను అందజేశారు. గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మరి కొంత మందికి నగదు సాయం అందజేశారు. కాకులపాడులో జనసేన నాయకులు యార్లగడ్డ వెంకట్రావును కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని రైతుల సమస్యలు పరిష్కరించేందుకు చతశుద్ధితో కషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్మాణ కార్యదర్శి చిరుమామిళ్ల సూర్యం రాష్ట్ర సాగునీటి సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణ రాష్ట్ర రైతు నాయకులు వేములపాడు శ్రీనివాసరావు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూర్ సాయి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

సిఐ అభినందనలు

శ్రీనివాసగౌడ్ను సన్మానిస్తున్న సిఐ కిషోర్కుమార్

ప్రజాశక్తి–ఉయ్యూరు : సీనియర్ పాత్రికేయులు ప్రజాశక్తి దినపత్రికలో దశాబ్ద కాలం నుండి పనిచేస్తూ సామాజిక దృక్పథంతో వార్త కథనాలు రచన చేస్తూ పమిడి ముక్కల మండలంలో గుర్తింపు పొందిన విలేఖరి దేవరపల్లి బాబు రావును పమిడిముక్కల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. కిషోర్బాబు దుశ్శాలువాతో సత్కరించి మెమెంటో అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు, సహచట్టం, సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ సామాజిక సేవలు ప్రశంసనీయమని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. కిషోర్బాబు అన్నారు. బుధవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మధ్య వారధిల ఉంటూ పేద ప్రజల సమస్యలపై నిరంతరం తమ సామాజిక గళంతో అహర్నిశలు శ్రమిస్తున్న ఇరువరికి అభినందనలు తెలియజేశారు.

104 వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

ప్రజాశక్తి–గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు గ్రామంలో 104 ద్వారా పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రవికుమార్ అన్నారు. ప్రతి రెండో బుధవారం కవిరాజు నగర్, రెండో గురువారం అంగలూరు గ్రామపంచాయతీ వద్ద, నెల ముగింపు 25వ రోజు కొత్తపేటలో ఈ వైద్య సేవలు నిర్వహిస్తారని తెలిపారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు దుగ్గిరాల శేషుబాబు, ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్ బాబు, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు

ముగిసిన బ్యాడ్మింటన్ పోటీలు

- సింగిల్స్ విజేత అఖిల్ రెడ్డి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: యోనెక్స్ సన్‌రైజ్ ఆలిండియా సబ్ జూనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ సింగిల్స్ బాలుర విజేతగా ఎపికి చెందిన అఖిల్ రెడ్డి బొబ్బా విజేతగా నిలిచాడు. దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో బుధవారం ఉదయం ఫైనల్స్ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం అఖిల్ రెడ్డి బొబ్బా (ఆంధ్రప్రదేశ్) 21-19, 21-15 పాయింట్లతో ప్రతీక్ కౌండిల్య (కర్ణాటక)పై విజయం సాధించి టైటిల్‌ను సాధించాడు. అండర్ -15 బాలికల విభాగంలో తన్వి పత్రి (ఒరిస్సా) 21-15, 21-19 పాయింట్లతో దీక్షా ఎస్ఆర్ (తమిళనాడు)పై విజయం సాధించి తన్వి విజేతగా నిలిచింది. అండర్ -15 బాలుర డబుల్స్‌లో చరణ్ రామ్ తిప్పన - హరి కృష్ణ వీరం రెడ్డి (ఎపి) 16-21, 23-21, 21-12 పాయింట్లతో అఖిల్ రెడ్డి బొబ్బా, అభిషేక్ భాను, (ఎపి)పై విజయం సాధించారు. బాలికల విభాంలో దీపక్ రాజ్ అదితి - బి.పూనమ్మ (కర్ణాటక), 21-15, 23-21, పాయింట్లతో షైనా మణిముత్తు- ఐక్య శెట్టి (కర్ణాటక)పై విజయం సాధించి విజేతగా నిలిచారు. మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో చరణ్ రామ్ తిప్పెన - జస్విత దంగటి (ఎపి) 21-17, 21-17, పాయింట్లతో హేమంత్ శ్రీ సమ్మెట్ల , మనోజ్ఞ మానే (ఎపి)పై విజయం సాధించారు. అండర్ -17 బాలుర విభాగంలో సుగి సాయి బాల సిన్హ 19-21, 21-16, 22- 20 పాయింట్లతో జె.సచిన్ (తమిళనాడు)పై విజయం సాధించి టైటిల్‌ను కైవశం చేసుకున్నాడు. బాలికల విభాగంలో గరీమా కుందు (హర్యానా) 22-20, 21-19 పాయింట్లతో తన్వి పత్రి (ఒరిస్సా)పై విజయం సాధించారు. డబుల్స్ విభాగంలో జడే అనిల్ - దియా బీమయ్య (కర్ణాటక), 21-18, 19-21, 21-17 పాయింట్లతో నైషా కౌర్ భటోయెా (మహారాష్ట్ర) - దుర్గా ఇషా కంద్రపు (ఎపి)పై విజయం సాధించారు. అనంతరం జరిగిన ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ముక్కాల ద్వారకానాథ్ రెడ్డి విజేతలకు బహుమతులను అందచేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న మంత్రి గోవర్ధన్‌రెడ్డి

హెల్త్ యూనివర్శిటీ కబడ్డీ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ నెల 9 నుండి 12వ తేదీ వరకు కాకినాడలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్శిటీలో జరుగనున్న సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పురుషుల కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనే డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జట్టు ఎంపికచేసినట్లు యూనివర్శిటీ స్పోర్ట్సు బోర్డు సెక్రటరీ డాక్టర్ ఇ.త్రిమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈజట్టుకు మేనేజర్‌గా విష్ణు డెంటల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జి.బి.ఎస్. కుమార్ రాజు వ్యవహరిస్తారని తెలిపారు. కోచ్‌గా రాజమండ్రి జిఎస్-ఎల్ మెడికల్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డివివిఎస్ శ్రీనివాసరావు వ్యవహరిస్తారన్నారు. ఈసందర్భంగా ఎంపికచేసిన జట్టు వివరాలను తెలిపారు

జట్టు వివరాలు: కె.విజయ్, ఎస్.రవి కిరణ్, ఎస్.తిరుమలేష్ రెడ్డి, కె.డి. చిన్నయ్యచౌదరి (జిఎస్ఎల్ మెడికల్ కళాశాల - రాజమండ్రి), ఎన్.మోహన్ యశ్వంత్ (ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల - చినకాకాని), పి.సత్య శేషారావు (అనిల్ నీరుకొండ కళాశాల ఆఫ్ ఎంఎల్‌టి - విశాఖపట్నం), ఎ.సత్య నాగ వెంకట శ్రీరామ నూకరాజు (డాక్టర్ అల్లు రామలింగయ్య ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ।- రాజమండ్రి), టి.ప్రవీణ్ కుమార్ (నారాయణ ఫిజియోథెరపీ కళాశాల - నెల్లూరు), ఎం.ప్రణయ్, ఎం.శ్రీకాంత్, కె.పెద్ద రామయ్య (ఎన్ఆర్ఐ నర్సింగ్, ఎంఎల్‌టి కళాశాల - చినకాకాని), కె.లక్ష్మీ నరసింహ (సెయింట్ జోసెఫ్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ - ఏలూరు) ఎంపికయ్యారు.

రూ.600 కోట్ల వ్యాపారాభివృద్ధి

కెడిసిసి బ్యాంకు చైర్మన్ పద్మావతి

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: కేవలం మూడు నెలల్లో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు 600 కోట్ల వ్యాపారాభివృద్ధి సాధించినట్లు బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి తెలిపారు. నగరంలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజన సభ బుధవారం ఉదయం జరిగింది. ఈసందర్భంగా బ్యాంకు చైర్మన్ పద్మావతి మాట్లాడుతూ తాను పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటికి బ్యాంకు వ్యాపారం 10,020 కోట్లు కాగా, ఈ మహాజన సభ జరిగే నాటికి 10,580 కోట్లు అయ్యిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఉత్తమ సహకార బ్యాంకు అవార్డు, జాతీయ స్థాయిలో కూడా ఎన్ఎఫ్ఎస్‌సివోబి వారి ఉత్తమ సహకార బ్యాంకు అవార్డు అందుకున్నట్లు తెలిపారు. బ్యాంకులో డ్వాక్రా గ్రూప్‌లో ఉన్న మహిళలకు 70 శాతం పూర్తి అయిన ఇళ్లకు సహకార గృహ మిత్ర పథకం దఁఆవరా 2 లక్షల వరకు ఋణం ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాంకులో ఎంతో మంది సన్నకారు, చిన్నకారు రైతులు ఎంతో మందికి రుణాలు ఇస్తున్నామని, కొన్నిసార్లు కొన్ని అనివార్య కారణాల వల్ల ఆరైతు మరణిస్తే బ్యాంకు రుణాన్ని కట్టలేక ఉన్న కొత భూమిని పోగొట్టుకోలేక ఆరైతు కుటుంబం ఎంతో బాధపడుతుందన్నారు. ఆరైతు కుటుంబాలకు మనం ఎటువంటి సహాయం చేయలేకపోతున్నామని అన్నారు. అందుకు బ్యాంకు రుణాలు తీసుకున్న ప్రతి రైతు రుణానికి ఇన్సూరెన్స్ చేసుకునే విధంగా మైక్రోన్సూర్ కంపెనీ ద్వారా రైతు చనిపోతే ఇన్సూరెన్స్ కల్పించి ఆరైతు కుటుంబాన్ని బ్యాంకును నష్టపోకుండా చూస్తున్నామన్నారు. బ్యాంకులో 425 సహకార సంఘాలకు గాను 227 సంఘాలు ఎ కేటగిరిగానూ 125 సంఘాలు బి కేటగిరలోనూ, 64 సంఘాలు సి క్యాటగిరిలోనూ ఉన్నాయన్నారు. కేవలం 9 సంఘాలు మాత్రమే డి కేటగిరిలో ఉన్నాయన్నారు. ఇతర డీసీసీబీలలో సంఘాల కంటే మన సంఘాలు ఎన్నో ముందంజలో ఉన్నాయనని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్లు కొమ్మినేని రవిశంకర్, గుమ్మడపు రవీంద్ర రాణా, గడిదేసి పెద్ద వెంకయ్య, తలుపుల వెంకట కృష్ణారావు, పటమట సజాత, భూక్యారాణి, అప్‌కాబ్ ఎండీ ఆర్.శ్రీనాథ రెడ్డి, సీఈవో శ్యామ్ మనోహర్, జీఎం చంద్రశేఖర్, జీఎం రంగబాబు, వివిధ సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ అండర్-19 బ్యాడ్మింటన్

విజేతలు కృష్ణా, చిత్తూరు జట్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-19 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా జట్టు, బాలికల విభాగంలో కృష్ణాజిల్లా జట్టు విజేతలుగా నిలిచాయి. పిబి సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-19 బ్యాడ్మింటన్ ఫైనల్స్ పోటీలు జరిగాయి. ఈ టోర్నమెంట్‌లో బాలికల విభాగంలో కృష్ణాజిల్లా జట్టు ప్రథమ స్థానం, విశాఖపట్నం జట్టు ద్వితీయ స్థానం సాధించగా, కడప జట్టు తృతీయ స్థానం సాధించింది. బాలుర విభాగంలో చిత్తూరు జిల్లా జట్టు ప్రథమ స్థానం, పశ్చిమ గోదావరి జిల్లా జట్టు ద్వితీయ స్థానం, కృష్ణా జిల్లా జట్టు తృతీయ స్థానం సాధించింది. వచ్చే నెల 11 నుండి 16వ తేదీ వరకు విజయవాడలో జరుగనున్న అండర్-19 జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు సంబధించి ఎంపికలు జరుగుతున్నాయని కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. బుధవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి జి.భానుమూర్తి విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పిబి సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.వెంకటేశ్వర్లు, పోటీల పర్యవేక్షకులు ఎం.వి. మురళీకృష్ణ పలువురు ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

రాయల్ ఎన్‌ఫీల్డ్ ఐటిఐ కళాశాల ఒప్పందం

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఐటిఐ విద్యార్థులకు స్కిల్స్ పెంపొందించేందుకు నగరంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కనకారావు తెలిపారు. రింగురోడ్డు వద్ద గల ప్రభుత్వ ఐటిఐ కళాశాల కాన్ఫరెన్స్‌హాల్ నందు బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.నవ్య సమక్షంలో కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కనకారావు మాట్లాడుతూ రాయల్ ఎన్‌ఫీల్డ్ కంపెనీ వారి సిఎస్ఐ నిధులతో ఐటిఐ కళాశాల విజయవాడ నందు అధునాతన టెక్నాలజీతో పూర్తిస్థాయిలో వర్క్‌షాపు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని వలన ముఖ్యంగా టూ వీలర్ ఆటోమొబైల్ రందంలో అధునాతన టెక్నాలజీతో ఐటిఐ విద్యార్థులకు స్కిల్స్‌ను నేర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కల్పనా శాఖ జాయింట్ డైరెక్టర్ జి.బాలసుబ్రహ్మణ్యం, రాయల్ ఎన్‌ఫీల్డ్ నేషనల్ ట్రైనింగ్ హెడ్ కబిలన్, సౌత్ ఇండియా హెడ్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

క్రోమా ఫెస్టివల్ ఆఫర్లు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: క్రోమా ఎలక్ట్రానిక్స్ దీపావళి సందర్భంగా ప్రత్యేకంగా ఆఫర్లు అందిస్తున్నట్లు సంస్థ మేనేజర్ కె.ఎం.ప్రసాద్ తెలిపారు. విజయవాడలోని సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అన్ని ఎలక్ట్రానిక్ ఐటెమ్స్‌పై ప్రత్యేక ఆఫర్లు అందిస్తున్నామని నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్మార్ట్‌టీవీ నుండి ల్యాప్‌టాప్‌లు, వాషింగ్ మెషీన్లు వంటి మరెన్నో విభాగాలపై ఈ నెల 15 వరకు ఆఫర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

సరికొత్త రుచులతో కోస్టా కాఫీ

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ప్రముఖ కాఫీ బ్రాండ్ కోస్టా కాఫీ దీపావళి సందర్భంగా సరికొత్త రుచులను అందిస్తున్నట్లు కోస్టా కాఫీ రీజనల్ ఇన్‌ఛార్జి కె.శివేష్ రాజు తెలిపారు. నగరంలోని కోస్టా కాఫీ స్టోర్‌లో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా రోజ్ పానీయాలను కూడా అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ఎంతో మంది ఆదరణను కోస్టా కాఫీ పొందుతుందని, పండుగ సందర్భంగా సరికొత్త రుచులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

జోరుగా తెలంగాణ మద్యం

ప్రజాశక్తి-నందిగామ : లడ్డూ కావాలా నాయనా అని ఎదో టివిలో యాడ్ మాదిరిగా నందిగామ పట్టణం, మండల పరిధిలో తెలంగాణ రాష్ట్ర మద్యం ఏరులై పారుతుంది. దీనికి తోడు ఆంధ్ర మద్యం అయితే ఇందు కలడు అందు కలడు అనే చందంగా దొరకని ప్రదేశం లేదంటే అతిశయోక్తి కాదేమో. ఈ రెండు మద్యం బాటిల్స్ ను డోరు డెలివరీ చేసే స్థాయికి నందిగామ పట్టణంతో పాటు మండలం మొత్తం నెలకొందని పలువురు చెప్పుతున్నారు. నందిగామ పోలీసులు నిత్యము మద్యం సీసాలు సీజ్ చేస్తున్నారు. నందిగామ జొన్నలగడ్డ చెక్ పోస్ట్ వద్ద దాడులు నిర్వహించి సుమారు 200 తెలంగాణ మద్యం బాటిల్స్ సీజ్ చేశారు. అయితే గ్రామ గ్రామ మద్యం దుకాణాలు వెలిసి అక్రమార్కుల జేబులు నిండుతుండగా దీనిని నిరోధించ వలసిన ఆ శాఖ అధికారులు నిద్ర మత్తులో జోగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు నందిగామ పరిధిలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎక్కడా ఉన్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో స్థానిక పోలీసులు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సందర్భంగా ఆకస్మికంగా తనిఖీ చేపట్టడంతో నివ్వెర పోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. గత వారం రోజులుగా స్థానిక పోలీసులు జొన్నలగడ్డ చెక్ పోస్ట్ పరిసరాల వద్ద తనిఖీలు చేపట్టడంతో తెలంగాణ మద్యం సీసాలు గంప గుత్తాగ దొరుకుతున్నాయి. తమ సొంత శాఖ పనుల ఒత్తిడిలో సైతం స్థానిక పోలీసులు తనిఖీలు చేపట్టడం వలన ఇంత నాన్ డ్యూటీ మద్యం దొరుకుతుంటే, అసలు వీటి నిరోధం కోసమే ఏర్పాటు చేశారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు నిత్యం దాడులు చేస్తే నివ్వెర పోయే నాన్ డ్యూటీ మద్యం దొరుకుతుందనే వాదనలు వినిపిస్తున్నాయి. అయితే వీరు ఎందుకు దాడులు చేసి అక్రమ మద్యం నిరోధించడం లేదో అర్ధం కాని ప్రశ్నగా మిగిలిపోతుంది. అయితే నందిగామ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ పరిధిలో నందిగామ, పెనుగంచిప్రోలు, చందర్లపాడు మండలలు ఉన్నాయి. ఈ మండలాల పరిధిలో పెనుగంచిప్రోలు, నందిగామ మండలాలు తెలంగాణ బోర్డర్ కు ఆనుకొని కొన్ని గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల ద్వారా నందిగామ పట్టణానికి భారీగా తెలంగాణ మద్యం వివిధ పద్ధతుల్లో అక్రమార్కులు తెస్తున్న సంగతి అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే. ఈ విషయం మాత్రం ప్రభుత్వ జీతాలు తీసుకొని విధులు నిర్వహిస్తున్న స్పెషల్ పోస్ట్ మెంట్ అధికారులకు తెలియకపోవటం విడ్డూరం. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మద్యం దుకాణం ఏర్పాటు చేసి కేవలం వినియోగదారులకు ఆ షాపుల్లోనే అమ్మవలసి ఉండగా, ఆ మద్యం బాటిళ్లు సైతం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు తెలియకుండా వెళ్తున్నాయంటే మరింత విడ్డూరంగా అనిపిస్తుంది.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.